Regd. No. M 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 46 సంచిక 163

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

320718

'భారతి'
చదివినారా!
సాంఘిక విజ్ఞాన, సారస్వత విషయములపై రచనలతో, కథలతో వెలువడు మాసపత్రిక
సెప్టెంబరు భారతి వెలువడింది
ప్రతి వెల: రు. 1.

చందా వివరములు

సచిత్ర వారపత్రిక (ప్రతి గురువారం వెలువడును.)	రు. న. పై.	భారతి (మాసపత్రిక)	రు. న. పై.
సంవత్సర చందా	18 00	సంవత్సర చందా	12 00
6 మాసముల చందా	6 50	6 మాసముల చందా	6 00
విడి ప్రతి	0 25	విడి ప్రతి	1 00

చందా ముందుగానే కట్టవలెను.
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

గురువారం 10-9-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర మద్రాస్ సరిహద్దుల బిల్లుపై పార్లమెంటు చర్చ వాయిదా

సభ్యులు కోరిన చిత్రపటాలు సిద్ధం కాకపోవడమే కారణం

వచ్చే సమావేశంలో చర్చ: శ్రీ సత్యనారాయణసిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: ఆంధ్ర-మద్రాసు సరిహద్దుల సర్దుబాటు బిల్లుపై చర్చ పార్లమెంటు వచ్చే సమావేశాలకు వాయిదా వేశారు. దాని ఫలితంగా మరి నాలుగైదు నెలల వరకు ఈ సమస్య పరిష్కారం కాదన్నమాట.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడు లోక్ సభలో మాట్లాడుతూ పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ఈ బిల్లుపై చర్చకు తగినంత వ్యవధి లేనందువల్లను, వచ్చే కొన్ని రోజులలో సభ్యులు కోరినవిధంగా ఆంధ్ర-మద్రాసులమధ్య సర్దుబాటుకొరకు ప్రాంతాలను చూపుతున్న చిత్రపటాలను సిద్ధం చేసి, సభ్యులకు అందజేయడం సాధ్యపడదు కనక ఈ నిర్ణయం జరిగిందని వివరించారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశాలు ఒకరోజు, అంటే శనివారంవరకు ఇప్పటికే పొడిగించారు: సరిహద్దు సమస్యలపై భారత-చైనా ప్రభుత్వాలమధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల అధికార పత్రంమీద లోక్ సభలో శనివారం చర్చ జరుగనున్నది.

ఐసెన్ హోవర్ భారత దేశయాత్ర

న్యూయార్కు, సెప్టెంబరు 9: అధ్యక్షుడు ఐసెన్ హోవర్ భారతదేశం వెళ్ళాలని "గట్టిగా అనుకొంటున్నట్లు" న్యూయార్క్ టైమ్స్ పత్రిక నేడు ప్రకటించింది.

సోవియట్ రష్యా వెళ్ళి వచ్చిన తరువాతనే అధ్యక్షుడు భారతదేశం వెళ్ళవచ్చునని ఆ పత్రిక సూచించింది.

భారత ప్రధాని నెహ్రూ అధ్యక్షుణ్ణి, భారతదేశం రావలసిందిగా, ఆహ్వానించారని, ఈ విషయమై ఇంకా నిర్ణయం జరగలేదనీ ఆ పత్రిక వాషింగ్టన్ విలేఖరి వ్రాశాడు. అయితే భారత ప్రధాని ఆహ్వానాన్ని అంగీకరించవలసిందనీ, ఫిలిప్పైన్స్, జపాన్ కూడా వెళ్ళి శాంతియాత్రను కొనసాగించవలసిందనీ అధ్యక్షుని సహచరులు కొందరు ఆయనను కోరిన సంగతి తెలిసిందే. భారతదేశం వెళ్లాలని అధ్యక్షుడు చాలా కాలంగా అనుకొంటున్నారు. భారతదేశానికి కమ్యూనిస్టు చైనా ఒత్తిడి ఎక్కువ అవుతున్న తరుణంలో అధ్యక్షుడు అక్కడికి వెళ్ళి, పరిస్థితిని కుదుట పడుచేయటానికి ఉపకరించవచ్చునన్న భావం ఇక్కడ వుంది. అని ఆ విలేఖరి వ్రాశాడు.

కొత్త తోకచుక్క

మాస్కో, సెప్టెంబరు 8: హెర్క్యులిస్ నక్షత్ర మండలంలో ఒక కొత్త తోకచుక్కను సోవియట్ ఖగోళ శాస్త్రజ్ఞుడు ఒకరు కనుగొన్నారని 'టాస్' నేడు ప్రకటించినది.

గతకొలది వారాలలో కనుగొన్న మూడవ తోకచుక్క ఇది. ఆగస్టు నెల ఆఖరిలో బ్రిటిష్ ఖగోళ శాస్త్రజ్ఞుడు శ్రీ జార్జి అల్ కాక్ కరోనా బొరియాలిస్, కాన్సర్ నక్షత్ర మండలాలలో రెండు తోకచుక్కలను కనుగొన్నారు.

క్రిమియాలో ఖగోళ పరిశోధన సాగిస్తున్న శ్రీ ఎ. బ్రానోవో హెర్క్యులిస్ నక్షత్ర మండలంలో కొత్త తోకచుక్కను కనుగొన్నారు.

'మీ ప్రదేశాలేవి ఆక్రమించామో చెప్పండి'

చైనా అసత్యారోపణకు భారతప్రభుత్వ సమాధానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: చైనాపై భారతదేశం దురాక్రమణ జరిపిందన్న పెకింగ్ ప్రభుత్వ ఆరోపణను భారతప్రభుత్వం తిరస్కరించింది.

ఈ సందర్భంలో భారతసేనలు ఆక్రమించుకొన్నట్లుగా చైనాప్రభుత్వం పేర్కొన్న ప్రదేశాల పేర్లనుకూడా తాము వినలేదనీ, అవిఎక్కడ వున్నాయో దీర్ఘాంశ అక్షాంశరేఖల దాఖలాతో తెలుపవలసిందనీ భారతప్రభుత్వం చైనాప్రభుత్వానికి వ్రాసినట్లు తెలిసింది.

చైనా సేనలు ఆగస్టు 26న భారతీయ పరిహద్దు రక్షణస్థావరమైన లాంగ్జును ఆక్రమించుకోవటం, దానిపై భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి అధిక్షేపణ తెలపటం, ఆ అధిక్షేపణకు జవాబుగా, తమ సేనలు భారతదేశానికి చెందిన ఏ ప్రాంతాన్ని ఆక్రమించలేదనీ కాక, భారత సేనలే తమ ప్రాంతంలో వున్నవనీ, వాటిని అక్కడనుంచి ఉపసంహరించవలసిందనీ చైనా ప్రభుత్వం వ్రాయటం తెలిసిన సంగతులే.

చైనా ప్రభుత్వం ఆవిధంగా వ్రాసిన దానిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం మళ్ళీ ఇట్లా వ్రాసినట్లు నేడు తెలిసింది.

స్నేహంగా వుంటున్న రెండు దేశాలమధ్య పరిహద్దు తగాయిదా ఏమైనావుంటే దానిని రాయబారాలు ద్వారా శాంతంగా పరిష్కరించుకోవాలేగాని, వివాదగ్రస్తమైన ప్రాంతాన్ని బలాత్కారంగా ఆక్రమించుకోవటం ద్వారా కాదని ప్రధానమంత్రి నెహ్రూ వెల్లడించివున్న అభిప్రాయం ఈ వారి మనప్రభుత్వం వ్రాసిన జాబులో ఉల్లేఖించబడినట్లు తెలిసింది.

అంతేకాక, ఈ రెండు దేశాల మధ్య పరిహద్దును మక్ మాహన్ రేఖ నిర్దేశిస్తున్నదనీ, స్వల్పమైన సర్దుబాటులు సమాధానపూర్వక చర్చల ద్వారా చేసుకోవటానికి భారతదేశం సుముఖంగా వున్నదనీ కూడా ఈజాబులో వుల్లేఖించారని తెలిసింది

సరిహద్దు పరిస్థితి

ఆగస్టు 28న ప్రధాని లోక్ సభలో ప్రకటన చేసిన తర్వాత 2500 మైళ్ళ వున్న పరిహద్దున ఎక్కడా చైనా సేనలు మన హద్దులలోకి అతిక్రమించి వచ్చిన వార్తలు రాలేదని అధికార వర్గాలు అన్నారు.

లాంగ్జు ఇంకా చైనావారి అధీనంలోనే వున్నట్లు కనిపిస్తున్నది. అక్కడ పరిహద్దును 'సరిదిద్దటానికి' బయలుదేరిన భారత సైనికులు ఎంత వరకూ వెళ్ళిందీ ఇంకా తెలియలేదు. ఇక్కడికి వచ్చిన వార్తలనుబట్టి చైనా సేనలు లాంగ్జునుంచి దక్షిణానికి రాలేదని తెలుస్తోంది.

ఐతే లాంగ్జు చైనాసేనల వశమైనప్పుడు అక్కడ వుండిన మనరక్షకదళంలోని 88 మంది ఏమైనదీ తెలియలేదనిగానీ, వారికేమైనా సంభవించినట్లుగా వార్తలు ఏమీరాలేదు. అందుచేత వారంతా తప్పించుకొని వుంటారనీ, లాంగ్జునుంచి రెండ్రోజుల ప్రయాణంలోగల లిమీకి వచ్చి వుండి వుంటారని అనుకొంటున్నారు.

భూటాన్ కు సహాయం

నెహ్రూతో డోర్జీచర్చ

క్రొత్తఢిల్లీ, సెప్టెంబర్ 8: భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మీడోర్జీ నేడిక్కడ ప్రధాని నెహ్రూతో గంటసేపు చర్చలు జరిపారు.

భూటాన్ కు భారత ప్రభుత్వం చెయ్యగల ఆర్థిక, సాంకేతిక సహాయం గురించి వీరు ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తున్నది. భూటాన్ లో రహదార్ల నిర్మాణానికి, భూటాన్, భారత్ ల మధ్యరోడ్ల నిర్మాణానికి భారత ప్రభుత్వ సహాయం అవసరమై వున్నట్లు తలంచబడుతున్నది.

భూటాన్ రాజధాని పెంబూను ఉత్తర బెంగాల్ లోని బుక్సార్ కలపడానికి ఒక రోడ్డు నిర్మించడానికి ఒక ప్రణాళిక సిద్ధమైనదని, దానిపై నేడు చర్చలు జరిగినవని తెలుస్తున్నది. ఈ విషయమై మరి మూడు రోజులు చర్చలు కొనసాగగలవట.

డోర్జీ దంపతులు నేడు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ను కూడా కలుసుకొన్నారు.

ఇద్దరు కమీషనర్లు!

నరసరావుపేట, సెప్టెంబరు 8: పురపాలక కమీషనరు శ్రీ కళావెంకటావు సామర్లకోటకు బదిలీ అయినందున వారి స్థానే హైదరాబాదు సచివాలయం నుంచి శ్రీ ఎ. సుబ్బారావు నాయుడు ఛార్జి స్వీకరించారు. కాని ఇది జరిగిన మరునాడే అదే కార్యాలయంనుంచి శ్రీ వి. వి. రఘువరావు వచ్చి అమరిని ఇక్కడ కమీషనరుగా నియమించినట్లు తెలియజేశారు. (స్వ. వి.)

బళ్ళారి తాలూకాలో కరువు: రైతు కుటుంబాల వలస

బళ్ళారి, సెప్టెంబరు 8 బళ్ళారి తాలూకా పెదగన్న మోలు, పరమదేవనహళ్ళి, బురనాయకనహళ్ళి గ్రామాలలో కరువు కారణంగా దాదాపు 500 మంది రైతులు హోస్పేటకూ, మునీరాబాదుకూ వలస వెళ్ళినట్లు తెలిసింది. వానలు పడనందున పనులు దొరకక, జీవనోపాధికోసం ఈ రైతులు తమ గ్రామాలను వదలి హోస్పేటకూ, మునీరాబాదుకూ వెళ్ళారు.

బళ్ళారికి పన్నెండు మైళ్ళ దూరంలోని గ్రామాలలో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నవని బళ్ళారి జిల్లా డిప్యూటీ కమీషనరు చెప్పారు. కరువు బాధితుల సహాయ కార్యక్రమాలను అమలుజరిపే ఉత్తరువులు ప్రభుత్వంనుంచి ఇంకా రాలేదన్నారు.



భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మీడోర్జీ 8-వ తేదీన ప్రధాని నెహ్రూను దర్శించారు.

'ఎవరు దురాక్రమణ జరిపినా ప్రతిఘటించి తీరుతాం'

దెబ్బకు దెబ్బ తప్పదని శ్రీ కృష్ణమీనన్

క్రొత్త ఢిల్లీ, సెప్టెంబరు 8: దేశ సరిహద్దులకు ఎటు నుంచి, ఎవరివల్ల ప్రమాదం సంభవించినా దానిని ఎదుర్కొనడానికి భారతప్రభుత్వం ఏమాత్రం సందేహించబోదని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు విశదపరిచారు.

పార్లమెంట్ లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన రక్షణ సమస్యల సలహా సంఘ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ తాను ఒక రాజ్యకూటం అభిమానినని, అందుచేత దేశ రక్షణకు తగినన్ని ఏర్పాట్లు చెయ్యకపోవచ్చునని కొందరు ప్రచారం చేస్తున్న కట్టుకథలు దుష్టమైనవి, నిరాధారమైనవని చెప్పాగా, భారత దేశ ప్రాదేశిక రక్షణకు తాము సాధ్యమైన చర్యలన్నీ తీసుకొనగలమని ఆయన నొక్కి వక్కాణించారు.

రక్షణమంత్రి ఇట్టి స్పష్టమైన హామీని సాధారణ పరిస్థితిలో ఇచ్చివుండలేరు. రాజ్యసభలో కొన్ని వ్యాఖ్యలు శ్రీ కృష్ణమీనన్ హామీకి దారితీసి వుండవచ్చు.

కుంజ్రూ వ్యాఖ్య: నెహ్రూ ఖండన

నేడు ఉదయం రాజ్యసభలో స్వతంత్రుడు శ్రీ హెచ్.ఎన్. కుంజ్రూ చైనాపై అధికారపత్రాన్ని, భారత పదాతి దళాధిపతి జనరల్ తిమ్మయ్య రాజీనామా ఉదంతాన్ని కలిపి చర్చించాలని కోరారు. అంతట ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని చైనాపై భారతప్రభుత్వం అధికార పత్రం ప్రకటించడానికి జనరల్ తిమ్మయ్య రాజీనామాకు సంబంధమైనా లేదని నొక్కి చెప్పారు.

ఈ రెండు సంఘటనలకు ప్రత్యేక సంబంధం ఏలావున్నదో శ్రీ కుంజ్రూ వివరించకుండా రెండింటిపైనా చర్చ విడివిడిగా జరగాలని, సభ్యులు స్వేచ్ఛగా వ్యాఖ్యలు, విమర్శలు చెయ్యడానికి వీలుండాలని శ్రీ కుంజ్రూ అన్నాడు. అంతట రాజ్యసభ అధ్యక్షులు చైనా పరిహద్దు సంఘర్షణలపై చర్చకు అవకాశం ఇవ్వగలమని హామీయిచ్చారు. తిమ్మయ్య రాజీనామా ఉదంతంపై చర్చకు వీలులేదన్నారు.

ఉత్తర సరిహద్దుల రక్షణ: మీనన్ హామీ

శ్రీ కృష్ణమీనన్ తన ప్రసంగంలో పరిహద్దు రక్షణకు తీసుకొన్న చర్యలు గురించి ప్రస్తావించారు.

ఈశాన్య పరిహద్దునుంచి లడఖ్ వరకు పరిహద్దుల గస్తీ బాధ్యతను పోలీసుల నుంచి సైన్యం తీసుకొంటున్నట్లు ఆయన ప్రకటించారు. ఉత్తర పరిహద్దుల రక్షణను సాధ్యమైన చర్యలన్నీ తీసుకొనబడుతున్నవన్నారు.

పరిహద్దులలో పరిస్థితి కల్లోల భరితంగావున్న సమయంలో శ్రీ కృష్ణమీనన్ ఐక్యరాజ్య సమితి సమావేశాలలో పాల్గొంటూ గాను రెండు నెలలపాటు అమెరికాలో వుండబోవడంగురించి కొందరు సభ్యులు ప్రస్తావించారు.

వీరికి శ్రీ కృష్ణమీనన్ సమాధానమిస్తూ న్యూయార్కులో వున్నప్పుడు భారత రక్షణశాఖనుంచి ఎప్పటికప్పుడు విషయాలు తెలుసుకొంటూ సమాలోచనలు జరుపుతూ వుంటానని, భారతదేశంలో తాను వుండడం అవసరమయ్యే పరిస్థితి ఏర్పడితే రెక్కలు కట్టుకొని మాతృదేశానికి తిరిగిరాగలనని చెప్పారు.

సైన్యంలో ప్రమోషన్ లు

భారత పదాతిదళంలో ప్రమోషన్ల పట్ల కొందరు వెలిబుచ్చిన అసంతృప్తిపై శ్రీ కృష్ణ మీనన్ వ్యాఖ్యానిస్తూ నియమ నిబంధనలను తు. చ. తప్పకుండా పాటించి ప్రమోషన్ లు యివ్వబడినవనీ, ఆ సందర్భంలో సెలక్షన్ బోర్డులు తీసుకున్న నిర్ణయాలు చేసివున్నవని చెప్పారు. ప్రమోషన్లతో తనకు గాని, తనశాఖలోని ఇతర ప్రముఖులకు గాని ఎట్టిసంబంధం లేదని చెప్పినట్లుగా కూడా తెలుస్తున్నది.

భారత ఉత్తర సరిహద్దుపై చైనా దురాక్రమణ పట్ల తాను మెత్తగా వ్యవహరిస్తున్నానని బయలుదేరిన గుసగుసలు గురించి శ్రీ వి. కె. కె. మీనన్ ప్రస్తావించి ప్రధానిని తాను బలపరుస్తున్నానని, ఆయన విధానాలన్నిటికి తాను పూర్తిగా సమ్మతిస్తున్నానని చెప్పారు.

"రక్షణమంత్రిగా నా కర్తవ్యం దేశ సరిహద్దులను ఎట్టి దురాక్రమణనుంచి అయినా రక్షించడం. నా చిత్తశుద్ధిని, దేశభక్తిని దయచేసి శంకించకండి" అని సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

భారత సైనికదళాధిపతి రాజీనామా సమస్య పరిష్కారమైపోయినందుకు శ్రీ కృష్ణమీనన్ హర్షం వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

భారతదేశంలో ప్రజాప్రతినిధుల అధికారమే, పౌరాధికారమే అత్యున్నతమన్న నియమం రూఢి అయినది. రాజీనామా సంఘటనలు తిరిగి తలయెత్తవని ఆశిస్తున్నాను" అని రక్షణ మంత్రి పేర్కొన్నారు.

చైనాపై అధికారపత్రం

క్రొత్తఢిల్లీ, సెప్టెంబరు 8: 1954 నుంచి భారత, చైనా ప్రభుత్వాలమధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలపైన, ఒడంబడికలపైన భారత ప్రభుత్వం సిద్ధపరచిన అధికారపత్రంపై వచ్చే శనివారంనాడు లోక్ సభలో చర్చ జరుగగలదని నేడిక్కడ తెలియవచ్చింది.

ఢిల్లీ కార్పొరేషన్ వద్ద గాడిదల ప్రదర్శనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: ఈ నగరపాలక సంఘ కార్యాలయం ఎదుట సుమారు 500 గాడిదలు ఈ వేళ 5 గంటలపాటు ప్రదర్శనలు జరిపాయి.

నగరపాలక సంఘం జంతువులపై పన్ను విధించినందుకు నిరసనగా నగర కుమ్మరుల సంఘం ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేసింది. "మేము రెండు రకాల ఇబ్బందులకు గురికావలసి వస్తోంది. ఒక వంక జీవకారుణ్య సంఘం జంతువులచేత ఎక్కువ బరువు మోయించరాదని బుద్ధి చెపుతోంది; మరొక వంక నగరపాలక సంఘం గాడిదకు రు 4 చొప్పున పన్ను విధించింది" అని ఈ సంఘ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కృష్ణా జిల్లాలో బస్సు రవాణా జాతీయం

ఇవ్వాళటితో సంపూర్తి: నాల్గు నెలల్లో పశ్చిమగోదావరిలో మొదలు

హైదరాబాద్, సెప్టెం. 9: కృష్ణా జిల్లాలో బస్సు రవాణా జాతీయీకరణ ఇవ్వాళటితో పూర్తి అయింది.

జిల్లాలోని 60 బస్సు మార్గాలకు పైగా జాతీయీకరణ పథకంక్రిందకు రాగలవని నిన్న ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా కార్పొరేషన్ ప్రధాన కార్య నిర్వాహణ ఉద్యోగి శ్రీ గురుపర్షద్ తెలియజేశారు. ఈ పథకం క్రింద 240 పైచిలుకు బస్సులు జిల్లాలో తిరుగుతాయి. ప్రవేటు యజమానుల క్రింద వున్నప్పుడుకులేగాక జిల్లాలో జాతీయం అయి బస్సుమార్గాల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని ఇందువలన వివిధ మార్గాలమధ్య పొంతన ఏర్పడుతుందనీ శ్రీ గురుపర్షద్ అన్నారు.

నాలుగైదు నెల్లలో పశ్చిమ గోదావరి జిల్లాలో బస్సురవాణా జాతీయం ప్రారంభమవుతుందని చెప్పారు.

10 వ తేదీన సమ్మె వాయిదా

రోడ్ రవాణా కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం కేంద్ర మండలి నిన్న సమావేశమై 10వ తేదీన ఒకరోజు సమ్మె చేయాలనే నిర్ణయమును వాయిదా వేశారు.

అంతకుముందు యూనియన్, యజమానుల మధ్య జరుగుతున్న రాజీ మార్గాలుగూర్చి కార్యదర్శి శ్రీ యం. యల్. అంజయ్య ఇచ్చిన నివేదికను కేంద్రమండలి విన్నారు. సంప్రదింపుల ధోరణిపట్ల మండలి సంతృప్తి వెల్లడించారు. శ్రీ మగ్దూం మొహియిద్దీన్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కర్నూలు మునిసిపల్ ఎన్నికలు

పోటీలేకుండా మహబూబ్ ఆలీఖాన్ ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబరు 9:— కర్నూలు పురపాలక సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ మహబూబ్ ఆలీఖాన్ కవున్సిల్ పునర్నిర్మాణంకోసం ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పోటీ లేకుండా ఎన్నికైనారు.

శాసనసభ సభ్యుడైన శ్రీ మహబూబ్ ఆలీఖాన్, మిగిలిన పురపాలక సంఘం సభ్యులందరూ కలిసి నీటిసరఫరా పథకం అమలుగూర్చి ప్రభుత్వ ఉత్తర్వుకు అసమ్మతిగా రాజీనామా ఇచ్చినసంగతి తెలిసిందే.

భద్రతా మండలి పరిశీలక సంఘం

వారాంతంలో లావోస్ ప్రయాణం

ఐక్యరాజ్యసమితి (న్యూయార్కు), సెప్టెంబరు 8:— లావోస్ లోని పరిస్థితి పరిశీలించేనిమిత్తం భద్రతామండలి నియమించిన నాలుగు దేశాలసంఘం నేడు ఇక్కడ సమావేశమైనది. జపాన్, ఇటలీ, ట్యునీషియా, అర్జెంటీనా దేశాల శాశ్వత ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ వారాంతంలోగా లావోస్ కు బయలుదేరి వెళ్ళడానికిగాను నాలుగు సభ్యదేశాల శాశ్వత ప్రతినిధులు తమ తరఫున పరిశీలకసంఘంలో సభ్యులుగా ఉండేవారిని 24 గంటలలో నియమించాలని నేటి సమావేశంలో కోరడమైనది.

లావోస్ దర్శించమని ఆదేశం ప్రభుత్వం అధికారంతో పరిశీలక సంఘాన్ని ఆహ్వానించినదని భద్రతామండలి అధ్యక్షుడు ఇటలీ ప్రతినిధి అయిన శ్రీ ఎజీడియో ఆర్టోనా నేటి సమావేశానంతరం వెల్లడిచేశారు.

పరిశీలక సంఘంలో సభ్యులుగా ఉండడానికి సభ్యదేశాల తరఫున శరీరదార్ఢ్యం కలిగినవారిని నియమించడం జరుగుతుందని, పొలిత్యంకొరకు వారిని మండలిలోని ఆయా దేశాల ప్రతినిధివర్గాల సభ్యులుగా నియమించడం అవుతుందని ఆయన వివరించారు.

పరిశీలక సంఘ సభ్యులు లావోస్ రాజధానినగరం వియెన్ టియాన్ లో ఉంటారా, లేక పోరాటం సాగుతున్నట్లు వార్తలు వస్తున్న పరిహద్దు ప్రాంతాలకు కూడా దర్శిస్తారా అని ప్రశ్నించగా ఈవిషయమై తరువాత నిర్ణయం జరపవలసి ఉన్నదని ఆర్టోనా చెప్పారు.

పరిశీలక సంఘం గురువారం ఇక్కడ సమావేశం అవుతుందని ఆశిస్తున్నట్లు, లావోస్ కు బయలుదేరేముందు అప్పటికి లభ్యమైన భోగట్టాఅంతా ఆ సంఘానికి అందజేయడం జరుగుతుందని శ్రీ ఆర్టోనా సూచించారు.

నేటి సమావేశం 90 నిమిషాలసేపు సాగినది.

శ్రీ నెహ్రూతో లావోస్ విదేశాంగమంత్రి చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: లావోస్ విదేశాంగమంత్రి శ్రీ ఖాంపన్ పాణ్యా నేటి సాయంకాలం ఇక్కడ ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని ఆయనతో సుమారు 45 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

లావోస్ సమస్య విషయంలో తన ప్రభుత్వ వైఖరిని శ్రీ పాణ్యా భారత ప్రధానికి విశదపరిచినట్లు తెలుస్తున్నది.

ఐక్యరాజ్య సమితిలో లావోస్ కు ప్రాతినిధ్యం వహించేనిమిత్తం న్యూయార్కుకు వెళ్ళుతూ శ్రీ పాణ్యా ఈ సాయంకాలం ఇక్కడికి వచ్చారు. రేపు ఉదయం ఇక్కడనుంచి న్యూయార్కు వెళ్ళుతారు.

శ్రీ నెహ్రూకు వియత్ మిన్ ప్రధాని విజ్ఞప్తి

హాంకాంగ్, సెప్టెంబరు 8: లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం పునరుద్ధరణకు భారతప్రధాని శ్రీ నెహ్రూ తన పలుకుబడి ఉపయోగించి కృషి చేయాలని ఉత్తర వియత్ మిన్ ప్రధానమంత్రి శ్రీ ఫామ్ వాన్ డాంగ్ ఒక సందేశం పంపారని హానోయ్ రేడియో నేడు ప్రకటించినది.

"లావోస్ విషయంలో జెనీవా ఒప్పందాలు సక్రమంగా అమలుజరిగేటట్లు చూడడానికి, లావోస్ లో శాంతికోసం ఇండో చైనాలోను, ఆగ్నేయాసియా లోను కూడా శాంతిభద్రతల పునరుద్ధరణకు, రక్షణకు కృషిచేయ"మని శ్రీ నెహ్రూకు శ్రీ ఫామ్ వన్ డాంగ్ విజ్ఞప్తిచేశారు.

భారత ప్రభుత్వ వైఖరి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: ఉత్తర వియత్ నామ్ (వియత్ మిన్) ప్రధాని సందేశం ఇంకా భారత ప్రభుత్వానికి చేరలేదని తెలుస్తున్నది.

అయితే లావోస్ సమస్య ప్రస్తుతం భద్రతామండలి పరిశీలనలో ఉన్నదని ఐక్యరాజ్యసమితి కార్యక్షేత్రంలో భారత ప్రభుత్వం ఈవిషయమై తన అభిప్రాయాలు ఎరుక పరచగలరని ఇక్కడి అధికార వర్గాలవారు చెప్పారు. జెనీవా ఒప్పందాల ననుసరించి లావోస్ పర్యవేక్షణ సంఘం నియమించడంజరిగినది. జెనీవా సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షతవహించిన రష్యా, బ్రిటన్ లకు, పర్యవేక్షణ సంఘ సభ్యదేశాలు కెనడా పోలెండులకు కూడా ఇదివరకే భారత ప్రభుత్వం తన అభిప్రాయాలు తెలియపరిచినది. పర్యవేక్షణసంఘం పనిచేస్తూ ఉన్నట్లయితే లావోస్ లో పరిస్థితి విషమించదని, యుద్ధం ప్రారంభించదని భావిస్తున్న కారణంచేత ఆ సంఘాన్ని పునరుద్ధరించాలని భారత ప్రభుత్వం కోరుతున్నది.

ఫాన్యా ఆరోపణ

బాంకాక్, సెప్టెంబరు 8: చెకోస్లోవేకియా, కమ్యూనిస్టు చైనా, రష్యా దేశాలలో తయారు అయిన ఆయుధాలతోను సజ్జితమైన కమ్యూనిస్టు సైనికులు నాలుగువేల మంది లావోస్ లో చొరబడ్డారని లావోస్ విదేశాంగ మంత్రి శ్రీ ఖాంఫన్ పాణ్యా నేడు ఇక్కడ ఆరోపించారు.

కమ్యూనిస్టు దురాక్రమణాన్ని బుజావు పరచడానికి తగినంత సాక్ష్యం ఐక్యరాజ్యసమితికి నివేదించ తీసుకొని వెళ్ళుతున్నట్లు ఆయన చెప్పారు.

(4 వ పేజీ చూడుడు)

ఆరోగ్యమే మహాభాగ్యము

తాము, యింత బలహీనతతో బాధపడుటేలా? సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, కాంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును, పొందదలచినచో, ఫల, పుష్ప, రసములలోను యూలికొపాసములలోను తయారైన "నెర్వోటాల్" ఒక సీసాను వాడండి. సీసాఒకటికి రు. 5-75 మాత్రమే. నూటికి నూరుపాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి నొందియున్నది.

ఇండియన్ మెడిసన్ హౌస్,
ఫోన్: 818. విజయవాడ-2.

ప్ర క ట న

శ్రీనివాసపూర్ (కోలారుజిల్లా)లో జంగ్రంత్రిక పత్రిక్రి వారపత్రిక, భారతీయ వారిస్వంతిఖ్యాతిపై విక్రయింగురు

(శ్రీ) సి. యస్. కె. మూర్తి గారిని మా న్యూసు ఏజంటుగా నియమించితిమి.

మే నే జ రు,

ఆం ధ్ర ప త్రి క.

లక్ష్మీ భవన్ అనెక్సీ

శ్రేష్ఠమైన శాకాహార భోజన, విశ్రాంతి భవనము

6642, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్

ఫోన్: 74202. Saba

నేటే కడపటి ప్రదర్శనము

పిల్లల థియేటరునందు

ఈ వారమునకు ఆఖరు వార్తా చిత్రము డార్లింగు, గోల్డ్ రివర్, మయూర, లిటిల్ అంబాసిడర్స్ మొదలైనవి.

వేళ సా॥ 6గం॥లు: టిక్కెట్టు 25న.పై

D A 59/208

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆనకట్ట

టెండరు నోటీసు

క్రింద తెలిపిన పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెటీరియల్స్ డివిజన్, నాగార్జునసాగర్ డాం వారిచే నల్లగొండజిల్లా, విజయపురి నార్తు యందలి వారి ఆఫీసు నంబరు 17-9-59 తేదీ సా॥ 4 గంటల వరకు సీలు వేసిన టెండర్లు దాఖలు చేసికొనబడు, అదే దివము సా॥ 4-05గం॥లకు దాఖలైన టెండర్లు తెరువబడును.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఏ&బి తరగతి కంట్రాక్టర్లు, లేక ఆంధ్రప్రదేశ్ పి.డబ్ల్యు.డి లేక సెంట్రల్ పి.డబ్ల్యు.డి కంట్రాక్టర్లు యీ పనికి టెండర్లు పంపుటకు అర్హులు. టెండరు షెడ్యూల్సు కావలసినవారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెటీరియల్స్ డివిజన్ విజయపురి, నార్తు, వారినుండి సెట్టు 1 టికి రు. 5/-వంతున ఆఫీసు పని దినములలో పని వేళలలో 10 9 59 తేదీ నుండి 15-9-59 తేదీలోగా చెల్లించి పొందవచ్చును.

కంట్రాక్టు ఫారము — లమ్సమ్ పని పూర్తి కావలసికాలము. 2½ నెలలు

పనిపేరు: పెద్ద వాగునుండి యిసుక ప్రోగు చెసి, కుడిగట్టుమీద, బ్యాచింగ్ ప్లాంటు హాపర్లకు సప్లయి చేయుట.

ధరావత్తు సొమ్ము: రు. 1220, వెయ్యిన్ని రెండు వందల యిరువై మాత్రం.

తిరుపతి మునిసిపాలిటీ

దామిలా ఎప్పటికప్పుడు సవరణ చేయబడిన ది 21-9-1932 తేదీగల G. O 3750 L & M లో చెప్పబడిన (జిల్లా మునిసిపాలిటీ ఆక్టు 1920 క్రింద చేయబడిన స్టాట్యూటరీ రూల్సు, 30-9-1956 వరకు సవరణ కాబడినది 337 వ పేజీలో చూడగలరు) విద్యా ర్హతలు కలిగినటువంటి వారినుండి ఈ మునిసిపాలిటీకి వాటర్ వర్క్స్ సూపర్ వైజర్ స్థానమునకు దరఖాస్తు ది 30-9-59 తేదీలోగా ఒక్క రూపాయి కోర్టు ఫీజు అతికించి పంపుకోవచ్చును. ఈ దరఖాస్తు స్థానము ఖాయమైనది. ది. 16-12-59 తేది నుండి ఉద్యోగములో నియమింపబడుదురు.

(సం) వై. వి. సత్యనారాయణ

కమీషనరు.

మునిసిపల్ ఆఫీసు, తిరుపతి 5-9-59

ఆగ్నేయ రైల్వే

టెండరు నెంబరు CON/GM/E2/P&M/B/54; 12 నుండి 15 టన్నుల బరువుల వరకు మోయగలిగిన రెండు ఆట్లాస్ లేక ఇతర పోల్ కారియర్సు కావలెను. ఇవి 42 అడుగుల పొడవు గల ఇనుపకమ్ములు, ప్లూలు, పైపులు మరియు యితర కట్టడపు ఉక్కు భాగములు వ్యాకోచించినప్పుడున్ను, మూసివప్పుడు 15 అడుగుల సాధారణ పనుల ట్రెయిలర్ గా వుండవలెను. షరా: ఈ ట్రెయిలర్లకు ఎక్స్ట్రా హెవీ డ్యూటీ గాలి టైర్లు బిగింపబడియుంటూ, ట్రాక్టరుకు తగిలించబడుటకు వీలుగా తగిన డ్రాబారు ఓగింపబడి యుండవలెను. టెండర్లు 28-9-59 మ॥ 3గంటలకు తెరువబడును.

ఇందుకు అవసరమైన టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు (కన్ స్ట్రక్షన్ సెక్షన్) గార్డన్ రీచ్, కలకత్తా 23వారినుండి ఫారము 1 టికి రు. 5 వంతున (ఈ సొమ్ము తిరుగు రాదు.) చెల్లించి పొందవలెను. ఫారము ఖరీదు చెల్లించుటకు యితర పూర్ణ ఫరములవారు ఎం. ఓ. ద్వారా పంపవలెను. స్థానిక ఫరములు రొఖముగా చీఫ్ క్యాషియర్, ఆగ్నేయ రైల్వే, గార్డన్ రీచ్ వారికి చెల్లించి పొందిన రసీదు దాఖలు చేసి పొందవచ్చును.

టెండరు పంట, రైల్వే చీఫ్ క్యాషియరు వద్ద రు. 625 లు ధరావత్తుగా చెల్లించి పొందిన రశీదును జతపర్చి పంపవలెను. అట్లు పంపని టెండర్లు నిరాకరింపబడును. ఈ రైల్వేచే ఆమోదింపబడి, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు వద్ద రు 1000 శాశ్వత ధరావత్తుగలవారు, పై విధముగా సొమ్ము చెల్లించ నవసరం లేదు. ఈ రైల్వే ఆమోదించిన కంట్రాక్టర్ల పట్టీలోని కంట్రాక్టర్లు తమ టెండర్లను క్రమమైన రాబడిపన్ను చెల్లించి పొందిన సర్టిఫికేటు జతపర్చిపంపవలెను.

జనరల్ మేనేజర్.

రవీంద్ర కళామందిరం

అ ధ్య క్షు డు గా డా॥ గోపాలరెడ్డి ఎన్నిక

హైదరాబాద్, సెప్టెం. 5 ఇటీవల క్రేడ్ వింగ్స్ కార్యాలయమందు జరిగిన రవీంద్ర కళామందిర సర్వసభ్య సమావేశంలో కేంద్ర పౌరవ్యవహా, ఆదాయాలమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు డి. సూర్యనారాయణ స్వామి, సి. వి. ఆర్. ప్రసాద్ ఉపాధ్యక్షులుగనూ, శ్రీ యం. నరసింహదాస్ టాగూరు కార్యదర్శిగనూ, శ్రీమతి ఎ ఛాయాదేవి సంయుక్త కార్యదర్శిగనూ శ్రీ శ్రీహరి కోశాధికారిగనూ ఎన్నికైనారు.

ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు: సర్వశ్రీ కోకా రాఘవరావు, సి. యస్. ప్రసాద్ ఎస్. శ్రీరామారావు, కె. కె. విశ్వనాథ్, పి. సుబ్బారావు, ఎ. యస్. రామనాథ్, కుమారి ఎస్. లలిత, శ్రీమతి నీలకంఠేశ్వరమ్మ.

ఉపాధ్యక్షుతనుండి విరమించుకొని విదేశాలకు వెళుతున్న శ్రీ ఎ యస్. రాజగోపాల్ గౌరవార్థం వీడ్కోలు విందు చేశారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, సెప్టెంబరు 8: అక్టోబరు వాయిదా ధరలు ఈ వేళ ఇలా ఉన్నవి:

ప్రారంభ ధర	32.39
ముగింపు ధర	32.40



స్క్విరల్ కేజి, 3 ఫేజ్ 1.25 హా ప. స్లిప్‌రింగ్

20-30 హా. ప. మాత్రమే లభించును.

వివరములకు:

మనోహర్ బ్రదర్స్

37, ఎఱ్ఱబాలుచెట్టి వీధి, మద్రాసు-1. ఫోన్ : నెం. 4274

హోం (దేవ, ధర్మాదాయాలు II)శాఖ 7-8-1959 తేదీ 1805 వ నెంబరు జి.ఓ.యం.ఎస్.కి అనుబంధమైన ప్రకటన యొక్క ప్రతి

ప్ర క ట న

1951 వ సంవత్సరము మద్రాసు హిందూ దేవాదాయాలు, ధర్మాదాయాల చట్టం (1951 వ సంవత్సరపు 19 వ మద్రాసు చట్టం) పు 8 వ సెక్షను యొక్క 1 వ ఉపసెక్షను క్రింద గల అధికారాలను పురస్కరించుకొని, ఈ చట్టం నిబంధనలన్నిటినీ, వాటి క్రింద చేసిన నియమావళిని శ్రీకాకుళంజిల్లా, పార్వతీపురం తాలూకా కురుపాం గ్రామంలోని "శ్రీ లక్ష్మీనరసాయమ్మ పట్టమహాదేవి సత్రం" అనే ధర్మసంస్థకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఇందుమూలంగా విస్తరింపజేస్తున్నారు.

వి. పి. రామారావు,

ప్రభుత్వ ఉపకార్యదర్శి.

టెండరు నోటీసు

పీస్‌వర్కు కాంట్రాక్టు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, మాచ్‌ఖండ్ హైడ్రో యెలెక్ట్రిక్ స్కీము, మాచ్‌ఖండ్.

ఈ క్రింది సంతకముదారుచే వేరు వేరుగా సీలు వేసిన టెండర్లు, యీ క్రింది పనులకు 1959 అక్టోబరు 13 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు లేక అంతకు ముందుగా చేరగలట్లు కోరబడుచున్నవి.

1. కొలబీర్ వాగునకు అడ్డముగా నైజాగ్-జయపూరు డైవర్షన్ రోడ్డు మీద 89/4,91/2 మధ్య పడ్యావద్ద వంతెన కట్టుట. ఎస్టిమేటు సుమారు విలువ రు. 56,000.
2. మాచ్‌ఖండ్ నగిపై 0/0 మైలునుండి 3/7 మైలు వరకు ఎమెన్గట్టుపై జాలాపుట్ నుండి మహోకర వరకు రోడ్డు వేయుట. ఎస్టిమేటు సుమారు విలువ రు. 1,67,000.
3. సోగూరు జాలాపుట్ రోడ్ 8/2 + 480 నుండి స్పిల్ వే వంతెనవరకు రోడ్డు కట్టుట. ఎస్టిమేటు సుమారు విలువ రు. 74,000.

టెండరు, ఒక్కొక్క టెండరుకు ధరావత్తు సొమ్ము క్రింద రు. 500/- చెల్లించవలెను. విజయము పొందిన టెండరుదారు,బయానాసొమ్ము, కంట్రాక్టు విలువ రెండు కలసిన మొత్తములో 5% పూచీ సొమ్ముగా చెల్లించవలెను. టెండరు సెట్టు, 20-9-59 తేదీన అటు తరువాత క్రింది సంతకందారు ఆఫీసులో రొఖముగా ఒక్కొక్క పనికి రు. 8-16 న॥పై వంతున చెల్లించిగాని, స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా లేక యేట్రెజరీలోగాని, సబ్ ట్రెజరీలోగాని "పి డబ్లు. డి. III-అదర్ రెమిటెన్సెస్-రిసీట్స్ అన్ అకౌంట్ ఆఫ్ సూపరింటెండింగ్ ఇంజనీరు, మాచ్‌ఖండ్ హైడ్రో యెలెక్ట్రిక్ స్కీమ్-మాచ్‌ఖండ్" అను ఖాతాకు జమకట్టి పొందిన చాలానా దాఖలు చేసిగాని పొందవచ్చును. ఈ సొమ్ము యే స్థితిలోను తిరుగు జమరాదు.

ఇతర వివరములు టెండరు పత్రముల నుండి చూడవచ్చును.

31-8-59. కే. కొండయ్య, సూపరింటెండింగు ఇంజనీరు మాచ్‌ఖండ్.

మార్కెట్ ధరలు:

హై ద రా బా దు

హైదరాబాదు, సెప్టెంబరు 7. (శ్రీ కొత్తూరు పరిశ్రమల సంఘం, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1	సన్న బియ్యం	70 00/78.00
2	దొడ్డుబియ్యం	61 00/63.00
3	అక్కు లుబియ్యం	63 00/67.00
4 19	నంబరు బియ్యం	62.00/65 00
5	కొర్రబియ్యం	56/57
11	తెల్ల జొన్నలు	46.00/48 00
12	విపాతి జొన్నలు	40/40.50
14	సజ్జలు	68/90
17	పెసలు	42 19/53
18	మినుములు	47/47.31
20	శనగలు	40 00/42.00
21	ఉలవలు	33/33.50
22	బెల్లము	60/68
23	మిర్చి	190/290
24	చింతపండు	132/165
25	ఉల్లిగడ్డ	13.75/23.50
26	గోధుమలు	74/101
27	ఎఱ్ఱగోధుమలు	71/72
28	ముక్క గోధుమలు	74/75
29	కుసుములు	48/52
30	నువ్వులు	95/105
31	ఇలాతిపలుకు చిన్నది	60/60
32	ఇలాతిపలుకు పెద్దది	95/95
33	ఆముదాలు	61
34	పత్తిగింజలు	36/42.00
35	సూరా 12 శేర్లు	17.75
36	పెద్దకందిపప్పు	38,91 00
37	చిన్నకందిపప్పు	76/82
38	మినపప్పు	71/74
39	పెసరపప్పు	60/75
40	శనగపప్పు	46/58
41	పెరశనగపప్పు	57/76.50
42	లంకపప్పు	54/60.00
43	పనీరాలు	155 00/152.75
44	ఇలాతికాయ	62/66.

బంగారు మార్కెట్

హైదరాబాదు,సెప్టెంబరు7 (శ్రీసము ద్రాల రాఘవులు గారి దంద్రయ్య. వెండి బంగారంవర్తకులు, సిద్దిఅంబర్ బజారు, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

1.	బంగారం	122 00
2.	ఆకోకచిపులు	122-50
3.	సవరను	80 00
4.	వెండి 100తులాలు	204-00
5.	చిల్లర తులం	2.06

మార్కెట్ మందముగా నున్నది. సరుకు మార్కెట్‌కు రావటంలేదు.

బొంబాయి మార్కెట్

బొంబాయి. సెప్టెంబరు 9:

వెండి రెడీ	రు. 204 5.0
బంగారం రెడీ	రు. 122 13 0
సవరన్	రు. 78-10-0

మ ద్రా సు

వెండి బంగారం ధరలు

మద్రాసు, సెప్టెంబరు 9

సవరను (చిల్లరధర)	రు. 80-0-0
ఎస్. ఎం. తులం	124-8-0
సూపా బంగారం	రు. 122-8-0
వెండి దిమ్మెలు రెడీ(100తు)	207-8-0
వెండి చిల్లరధర (తులం)	2-1-6

చ క్కె ర

(2 వారం.)

పారిస్ 'ఎస్'	113
సామర్లకోట	118

ఆ ము ద ం

500 పౌ॥ తిరుపత్తూరు	320

వేరుశెనగ నూనె

(500 పౌనుల బారువ 1 కి)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

ఎక్స్ పెల్లర్ 8% యస్. సుస్. ఎ. రెడీ	రూ. 360

వేరుశెనగపప్పు

(581 పౌనుల బారువ1-కి)

(ఎంకెకొలపు వేరుశెనగపంట)

సుపీరియర్	రు. 196-197
పెద్దది	191-192

కొబ్బరినూనె

(37 పౌనుల సెబ్బా 1-కి)

క్వలన్ యం. యస్.	రూ 40 50
ఆరోస్	రూ 49 00
రాజా	రూ 39 00

తాడేపల్లిగూడెం మార్కెట్టు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 6: తాడేపల్లిగూడెం మార్కెట్టులో ధాన్యం, బియ్యం ధరలు క్రిందివిధంగా యున్నవి:

స్థానికంగా ధరలు ధాన్యం: 166 పౌన్లు

నల్లార్లు (దాళ్వా)	25-00
గరికలు	28-25
అక్కుళ్లు	28-00
కృష్ణకాటుకలు	28-25
సన్న కృష్ణకాటుకలు	29-00
బంగారుతీగలు	31-00
కిచిలీసాంబాలు	29-25

స్థానికంగా పచ్చిబియ్యం: (Loose)

అక్కుళ్లు (కుంచం)	2-44
కృష్ణకాటుకలు ,,	2-62

ఎగుమతి ధరలు : పచ్చిబియ్యం

గరికెలు	43-50
అక్కుళ్ళు (సుకన్డ్)	44-00
కృష్ణకాటుకలు	46-50
సన్న కృష్ణకాటుకలు	47-50
కిచిలీసాంబాలు	48-50
బంగారుతీగలు	49-50

ఉప్పుడు బియ్యం:

నల్లార్లు (దాళ్వా)	41 50
గరికెలు	45-00

(స్వ. వి.)

పంచాయతీ ఎన్నికలు

వివిధ గ్రామపంచాయతీ సంఘాలకు దిగువ అభ్యర్థులు ఎన్నికయ్యారు.

ఎమ్మిగనూరు

శ్రీయుతులు: జి రామయ్య, వి. కె. అల్లప్ప; యం. శంకరప్ప; యం. ఎరకప్ప; బి. గుర. పక్కీరన్న; కె. బి. వీరన్న; యం. సి. శీరన్న; జి. యం చిన్న బదప్ప; గారు.

కోడుమూరు

శ్రీయుతులు: కె. నాగప్ప, వెంకటస్వామి, పెద్దయ్య, సత్యనారాయణ, జె. గనీసాహెబ్. లింగప్ప, ఖాసింసాహెబ్, ఉస్మాన్‌సాహెబ్, కె. రామకృష్ణారెడ్డి, వై. రామయ్య, (రిజర్వుడు) పెద్దయ్య.

కోసగి

శ్రీయుతులు: కోసగయ్య, అంజనయ్య, నరసయ్య, సి. హనుమయ్య, కె. నారాయణప్ప. వి. వీరన్న, బి. సి. ఆదెప్ప, యస్. షేక్ అహమ్మద్, కె. ఇమాంసాహెబ్, రామయ్య, బి. బి. లక్ష్మీనారాయణరాజు, బి. వి. మహబూబ్, నరసప్ప గార్లు.

ప్యాపలి

శ్రీయుతులు: తిమ్మారెడ్డి, పెద్దరామిరెడ్డి; ప్రకాశరెడ్డి; కరిబసయ్య; సుబ్బణ్ణం; వీరభద్రప్ప; వెంకటకొండప్ప; చెన్నమనాయుడు; బండన్న గార్లు.

నందవరం

శ్రీయుతులు: యస్. బసవణ్ణగౌడు; లింగమూర్తి; బసవణ్ణ; బాబురావు; జీరాయి; దస్తగిరి; నరసప్ప; వెంకటేశప్ప; జె. శివారెడ్డి.

ఆలూరు

శ్రీయుతులు: భోగప్ప, రామన్న; రహిమన్ భాయ్; బాలప్ప; ఎఱ్ఱన్న; నిరసప్ప; అబ్దుల్ రహిమాన్‌సాహెబ్; షేక్ సాబు; వన్నూరుసాహెబ్ గారు.

గూడూరు

శ్రీయుతులు: లక్ష్మయ్య; ఈశ్వరప్ప ఖాజాఖాన్; ఉమామహేశ్వరరెడ్డి; అబ్దుల్ నబీ; చిన్నరంగయ్య; పాపన్న; రంగయ్య; ఐజాక్.

చాగలమర్రి

శ్రీయుతులు డి. మహబూబ్‌సాహెబ్; (అస్పష్టం) టి. ఇమాంసాహెబ్; కె సుబ్బరాయుడు; కె. ఖాసింసాహెబ్; ఎం. జి. మహబూబ్ స. ఖాదర్‌సాహెబ్; గుంతపాలెం హుశేన్‌మియ్యా; యం. హుశేన్ మియ్యా; పి. రామాంజులు; శ్రీమతి లింగమ్మగారు.

పల్లెర్లమూడి

శ్రీయుతులు ఎన్. కృష్ణారావు, వి. బసవయ్య, జి. భాస్కరరావు, జి. సుబ్బారావు, ఎం. కన్నయ్య, ఎం. కాశీవిశ్వనాథం, ఎస్. తిరుపతయ్య, పి. ధర్మారావు అనే చినకోటేశ్వరరావు.

నాగులావల్లి

శ్రీయుతులు బి. వి. సీతారామయ్య, పి. వీరాస్వామి, బి. జగ్గారావు, బి. మహాలక్ష్మి, పి. నూకాలయ్య, ఎం. ఆదినారాయణ, డి. దొరయ్య, టి. సింహాచలం.

బయ్యనగూడెం

శ్రీయుతులు పి. అప్పారావు, కె. వెంకటరత్నం, పి. గంగయ్య, ఎస్. రామారావు, కె. బాపన్న, టి. వెంకన్న, కె. సోమయ్య, లచ్చయ్య.

మానికొండ

శ్రీయుతులు జి. అంజయ్య, జి. కోటేశ్వరరావు, జి. సుబ్బారావు, ఆర్. ఆంధ్రియ్య, ఖ. ఇస్మాయిల్, సయ్యద్ మాలాన్ సాహెబ్, ఎం. జాన్ సుందరం, కె. వెంకటేశ్వరరావు, బి. వెంకటేశ్వరరావు.

తిప్పనగుంట

శ్రీయుతులు ఎం. పెదనారాయణ, ఎం. రాఘవయ్య, కె. సుబ్బారావు, ఎం. ఏసురత్నం, డి. సుబ్బయ్య, ఎం. గోపాలరావు, కె. శాంసన్.

పరుచూరు

శ్రీయుతులు ఎం సూర్యప్రకాశరావు, ఎస్. వెంకటస్వామి, టి. వెంకటేశ్వర్లు, ఎం. సాలమన్‌రాజు, ఎం. రత్నం, ఎ. గోపయ్య, ఎ. వెంకటేశ్వర్లు, సి హనుమయ్య, షేక్ మస్తాన్ సాహెబ్.

అచ్యుతాపురం

శ్రీయుతులు జి. సత్తిరాజు, ఎం. గనిరాజు, వి. నారాయుడు, జి. సత్తిరాజు, ఎన్. ఎత్తిరాజు, వై. సత్యం, పి. యందయ్య.

చిరివాడ

శ్రీయుతులు జి. వెంకటేశ్వరరావు, ఎస్. అప్పలస్వామి, టి. కృష్ణయ్య, జి. ఈశ్వరయ్య, ఎన్. ప్రకాశం, ఎ. సూర్యనారాయణ, వై. నాగేశ్వరరావు.

పొందూరు

శ్రీకాకుళం, సెప్టెంబరు 5: పొందూరు పంచాయతీకి యీ దిగువ అభ్యర్థులు ఎన్నికైనారు శ్రీయుతులు పలిశెట్టి సూర్యం, పమ్మిన సూర్యం, మామిడి పాపారావు, అనకాపల్లి నర్మారావు, సురాల అప్పలస్వామి, జి వి. రమణమూర్తిరావు, కౌరపు ఎర్రయ్య, బొమ్మిన పెదబాలప్పడు, చిగిలిపల్లి సత్యం, దవ్వాన రాములు, అనకాపల్లి లక్కునాయుడుగారలు.

ద్రోణాచలం

ద్రోణాచలం, ఆగస్టు 26: ద్రోణాచలం పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు డి. రాజకొండయ్య, వి. చిన్న రామయ్య, కె వెంకటశెట్టి, దావూద్ సాహెబ్, ఐ. బి. దేశన్న, వి. వెంకట రామయ్య, బి. రామయ్య, సూర్యచందర్, బి బాలయ్యనాయుడు, జనాబ్ ఎ. మస్తాన్, బి. వి. రామన్న గారలు ఎన్నికైనారు.

కైకలూరు

గుడివాడ, ఆగస్టు 24: కైకలూరు మేజరు పంచాయతీ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు: శ్రీయుతులు గడుసు శ్యామలరాజు, పల్లి దేవేంద్రుడు, టి. సత్యనారాయణ. గోలి శ్యామలరాజు, కంచర్ల రామలింగేశ్వరరావు, అబ్దుల్ వజీద్ సాహెబ్, షేక్ గాలిబ్ సాహెబ్, మంగినేని శ్రీరాములు గారలు. (స్వ. వి)

తేలప్రోలు

హనుమాన్ జంక్షన్, ఆగస్టు 26: కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా తేలప్రోలు పంచాయతీకి ఈ క్రిందివారు సభ్యులుగా ఎన్నికైనారు. శ్రీయుతులు గుంట పుల్లారెడ్డి, యలమర్తి ప్రకాశం, మరడాని అప్పలస్వామి, ఇలకంటి అంజనేయులు, చింత వెంకటరెడ్డి, కొటం ఇపాల్, అళ్ళ నారాయణరెడ్డి, తియ్యగూర లక్ష్మారెడ్డి,చింతలక్ష్మారెడ్డి గారలు.

ఆత్మకూరు

కర్నూలు, ఆగస్టు 26: ఆత్మకూరు పంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు: శ్రీయుతులు బి నాగిరెడ్డి, కె. నరసింహయ్య, టి. నన్నె సాహెబ్ ఎస్. పుల్లయ్య, బి. రామకృష్ణారెడ్డి, అబ్దుల్ సత్తార్, మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ వహాబ్, ఎస్. హుస్సేన్ సాహెబ్. ఎమ్. అహమ్మద్ హుస్సేన్, పీటర్, మస్తాను గారలు. 9 వ వార్డులో ఎన్నిక జరగలేదు.

ఎనకండ్ల

కర్నూలు, ఆగస్టు 26: బనగానపల్లి తాలూకా ఎనకండ్ల గ్రామ పంచాయతీకి ఈ క్రిందివారు సభ్యులుగా ఎన్నికైనారు: శ్రీయుతులు బి సుగురెడ్డి, బి. రామిరెడ్డి, మాదిగ హనుమయ్య, మాల చింతలయ్య, కె. తిమ్మారెడ్డి, ఎ. నారాయణరెడ్డి, శ్రీమతి బి అచ్చమ్మ గారలు.

చీమకుర్తి

శ్రీయుతులు సుంకర వెంకారెడ్డి, కోటు వెంకటసుబ్బారెడ్డి, మారం కృష్ణారెడ్డి, కడిమి వెంకటసుబ్బయ్య, మంచా రాములు, ఎడ్లపల్లి సుబ్బారావు, పాలడుగు వెంకటేశ్వర్లు, మాచేటి శ్రీరంగం, బత్తుల నాగయ్య.

ఆలమూరు

గ్రామ పంచాయతీకి ఎన్నికయిన సభ్యులు.

శ్రీయుతులు: ఉప్పెర్ల లక్ష్మీనారాయణ, చిలకమర్తి జనార్ధనం, బొబ్బా సత్యనారాయణ, చల్లా అంజనేయులు, తిరణం సుబ్బారావు, కట్టా వీరన్న, దాని వీరన్న, మారంపూడి వీర్రాజు.

ఉండి

గ్రామ మేజరు పంచాయతీకి సభ్యులుగా శ్రీయుతులు సి. హెచ్. లింగమూర్తి, సింహాచలం, జి. కృష్ణారావు. యం. నరసింహులు, నాగరాజు, అప్పలరాజు, సుబ్బయ్య, ఎన్నికయారు.

గుండుగొలను

పంచాయతీ బోర్డుకు జరిగిన ఎన్నికలలో ఈ క్రిందివారు గెలుపొందారు. శ్రీ భోగరాజు పేర్రాజు, శ్రీ మొగల్ళ నాగభూషణం, శ్రీ పండిరి అప్పారావు, శ్రీ చీమలరాములు, శ్రీ బోడ క్రిష్ణయ్య శ్రీ దుర్గంపూడి ధర్మరాజు, వీరుకొక ఉమ్మ పురుషోత్తం, శ్రీ బోడ వీరాస్వామి, శ్రీ రెడ్డి అప్పలస్వామి, పోటీ లేకుండా ఇదివరకే ఎన్నికైనారు.

భీమడోలు

ఈనెల 18 వ తేదీన జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఈ క్రిందివారు గెలుపొందారు. శ్రీ బి. పిచ్చిరాజు, శ్రీ చూ. వెంకటేశ్వరరావు, శ్రీ అ. ముసుస్వామి, శ్రీ కు. వెంకటరత్నం, శ్రీ దొ. అప్పలస్వామి, శ్రీ ముసలయ్య, శ్రీ రోశయ్య, వాయగాక, శ్రీ మత్తయ్య శ్రీ ఇస్రాయేలు, ఇదివరకే పోటీ లేకుండా ఎన్నికైనారు.

చినగంజాం

వలివేటి శ్రీరాములు, చుండూరు రాధాకృష్ణమూర్తి, మేడికొండ పేరయ్య కుర్రు వెంకటేశ్వర్లు, శిఖరం సుబ్బారాయుడు, ఆసోడి కోటిరెడ్డి, కుక్కల రామిరెడ్డి, సూరిబోయిన జంగంరెడ్డి, బక్కా చిన్నశ్రీరాములు రెడ్డి.

పత్తికొండ

శ్రీయుతులు బి.వి. నారాయణశెట్టి, చల్లా వెంకటప్ప, కె. మాదప్ప, కె. నాగిశెట్టి, శ్రీ నరశేషశర్మ, ఉప్పర వీరణ్ణ, పి. అయ్యపురెడ్డి, కె వానసుంతిప్ప (హరిజన) పి. హుశేన్‌సాబ్, యం. లక్ష్మన్న, జె. గోపాల్.

మద్దికెర

శ్రీయుతులు రామచంద్రాయుడు, కె సుబ్బారెడ్డి, బత్తిని పోగుప్ప, యం యస్. యూసూఫ్‌సాబు, కె. మీరామోదీన్‌సాబు, జి. బసన్న, యస్. రామాంజులు, కె. పన్నన్న, యం. హంపయ్య, బి. తిమ్మప్ప, మాదిగ పుల్లన్న, మాదిగ తిమ్మన్న గార్లు.

గిద్దలూరు

శ్రీయుతులు ఎ. వి. హెచ్. కుప్పస్వామి, టి. బి. సంజీవరాయుడు, సయ్యద్ మాంషాయక్, డి. సుబ్బారెడ్డి, పి. చిన్న లక్ష్మీనారాయణ, యం. బి సుబ్బారెడ్డి, సె పాండురంగారెడ్డి డి, వీరారెడ్డి, కె. చౌడయ్య వి. బోలయ్యగార్లు.

టిబెట్ పైనా దురాక్రమణ

సమితిలో వెనుకటి ఫిర్యాదుపు ప్రాణప్రతిష్ఠ

న్యూఢిల్లీ, సెప్టెం. 7. టిబెట్టుపై చైనా దురాక్రమణ గురించి 1950 లో ఎల్ సాల్వడార్ చేసిన ఫిర్యాదును తిరిగి చర్చకు ఎత్తుకోవలసిందిగా ఐక్యరాజ్యసమితిని తాను కోరబోతున్నట్లు దలైలామా నేడు ప్రకటన చేశారు.

టిబెట్టు సర్వతంత్ర స్వతంత్ర రాజ్యమేననీ, చైనా తమ దేశంపై ఎన్నడూ ఎట్టి అధికారాన్ని చెలాయించలేదనీ ఇతరదేశాలతో టిబెట్టు ఎన్నో ఒడంబడికలు చేసుకొని వుండటమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమనీ దలైలామా అన్నారు ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ సర్వమానవాళి అవ్యాజ్యాన జరిగిన సభలో ఉపన్యసించారు.

టిబెటుపై చైనా ఆధిపత్యం ఎన్నాళ్ళు సాగితే అన్నాళ్ళు గరాక్రమణ కొనసాగుతున్నట్లేనని ఆయన అన్నారు.

చైనాతో పరిష్కారం చేసుకోవటానికి తామునేప్పి యత్నాలన్నీ విఫలమైనవనీ ఇదివరకే సమితికి అందిన ఫిర్యాదును ఈ విషయాన్ని చర్చకు తీసుకోవాలనీ విదేగా సమితిని కోరటం తప్ప మార్గాంతరం లేదనీ దలైలామా అన్నారు.

గద్వాలవద్ద హత్య: ముగ్గురి అరెస్టు

గద్వాల, ఆగస్టు 28: గద్వాల తాలూకా మల్లెందొడ్డి గ్రామం చేరువలో పుల్లమ్మ అనే స్త్రీ హత్యానేరం సందర్భంలో గద్వాల పోలీసులు ఇంతవరకూ ముగ్గురిని అరెస్టుచేశారు.

ఈ హత్య జూలై 27 వ తేదీన జరిగింది. రోనుకుంట గ్రామ కాపురస్థురాలు పుల్లమ్మ ఇటిక్యాల రెలుస్టేషనునుంచి వస్తూఉండగా మల్లెందొడ్డి గ్రామం చేరువలో అడవిలో ఆమె వంటిమీది నగలను దోచుకుని హత్య చేశారు. శవాన్ని పొదలలో పూడ్చిపెట్టారు. మల్లెందొడ్డి పోలీసు పటేలు ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంతవరకూ ముగ్గురిని అరెస్టు చేసి పుల్లమ్మ తాలూకు నగలలో కొన్నింటిని స్వాధీనం చేసుకున్నారు. ఇంకా కొన్ని దొరకవలసి ఉన్నది. స్వ. వి.

బ్యాంకు ఉద్యోగి హత్యానేరం:

రోడ్డుపక్కన శవం ఆచూకీ: చెంగల్పట్ పోలీసు సాక్ష్యం

కత్తిపోట్లవల్ల సూర్యనారాయణ చనిపోయాడని డాక్టర్ ధృవీకరణ

మద్రాసు, సెప్టెంబరు 7: ఆంధ్రా బ్యాంకు ఉద్యోగి శ్రీ సూర్యనారాయణ హత్యానేరం విచారణ సందర్భము అదనపు సెషన్సుజడ్జి ఇవ్వాళ ఆల్వార్ కచేరీ పోస్టాఫీసు పోస్టల్ సేవింగ్స్ గుమాస్తా శ్రీ సురేంద్రకుమారి సాక్ష్యమును నమోదు చేశారు

శ్రీ సురేంద్రకుమార్ ఇలా చెప్పారు. "1958 మే వ తేదీన మద్రాసు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రంజింగ్ చేతికి సంకెళ్లతోవున్న రెండవ ముద్దాయిని వెంటబెట్టుకొని పోస్టాఫీసుకు వచ్చాడు.

నేరస్థుడు డబ్బు తీసుకోదలచాడు. అతని ఖాతాలో రు 150 లు వున్నాయి. రెండవ ముద్దాయి రు 148 లు తీసుకున్నాడు. కొత్త సదాశివ సింగ్ (పాపాయూన్) అనే పేరులో వున్నందున రాంపింగ్ స్వభపత్రము కూడా తీసుకున్నాను. ఈ ఖాతాను 1958 డిసెంబరు 11 తేదీన రు 1500 లతో ప్రారంభించాడు. ఆ తరువాత డిపాజిట్‌లు ఏమీలేవు."

ఆ తరువాత చెంగల్పట్ తాలూకా పోలీసురాణా సబ్ ఇన్‌స్పెక్టరు మురహరి ఇలా చెప్పారు. "1958 నవంబరు 16 వ తేదీన ఉదయం 8-30 గంటలకు నేను డ్యూటీలో వుండగా తన గ్రామ మార్గులో ఒక శవం కనబడినట్లు గ్రామమున్సబునుండి వ్రాతపూర్వకంగా నివేదిక అందింది. దానిమీద హత్యానేరం నమోదుచేసి పై అధికారులకు ఎక్స్‌ప్రెస్ నివేదికలు పంపాను. ఒక ఫోటోగ్రాఫరును తీసుకొని సంఘటన జరిగినచోటుకు వెళ్లాను. 31 వ మైలుదగ్గర 5 వ ఫర్లాంగు 6 వ ఫర్లాంగుల మధ్య రోడ్డుకు తూర్పువ 20 అడుగుల్లో గాయాలతోపడివున్న మొగశవం కనబడింది. శవం సరిగా కనబడేందుకు కంచెలను తొలగించవలసి వచ్చింది. పంచనామా జరిపించాను. ఆ తరువాత శవాన్ని పరీక్షకు పంపాను" ఆ పరిసరములలో దొరికిన వస్తువుల జాబితాను కూడా సబ్ ఇన్‌స్పెక్టరు ఇచ్చాడు. అక్కడికి ఒక మైలు దూరంలో గుడ్డముక్కలు కనిపించాయి. వాటినికూడా ఫోటో తీయించాను.

మధ్యాహ్నం 3-30 గంటలకు నగర పోలీసులు వచ్చారు. శవాన్ని ఆంధ్రా బ్యాంకు ఉద్యోగి సూర్యనారాయణదిగా గుర్తించారు. శవపరీక్ష అయిన తరువాత దానిని వారి బంధువులకు అప్పగించటం జరిగింది. కేసును మద్రాసుకు మార్చాను. ఇందుకు సంబంధించిన కాగితాలన్నింటినీ ఇన్‌స్పెక్టరు రంగనాథన్‌కు అప్పగించాను.

డాక్టరు ఎస్. సుందరరామన్ ఇలా చెప్పాడు. "నేను ఇప్పుడు మాయవరంలో ఆర్. యం. ఒ గ వుంటున్నాను. 1958 నవంబరులో చెంగల్పట్ లో ఆర్. యం. ఒ. గ పని చేశాను. 1958 నవంబరు 16 వ తేదీన ఒక మొగ మనిషి శవాన్ని పరీక్షించాను. శవం అప్పుడు కానిస్టేబుల్ రాఘవన్ (139) ఆధీనంలో వుంది. సాయంత్రం 4 గంటలకు శవపరీక్ష ప్రారంభించాను, శవం మీద 9 గాయాలు 1 గాటు కనబడినాయి. ఊపిరితిత్తికి తగిలిన గాయం ఇతరగాయాల అనుగుణంగు చనిపోయి వుండవచ్చును. ఊపిరితిత్తికి తగిలిన దెబ్బే చాలు చనిపోవటానికి. పదునైన ఆయుధాలతో తగిలిన గాయాలు అవి. పరీక్ష జరిగిన నాటికి ఆ మనిషి చనిపోయి రెండురోజులు అయి వుంటుంది."

కత్తులు చూపిందగా దీనితో ఆ గాయాలు తగిలి వుండవచ్చని డాక్టరు చెప్పాడు. అప్పటికి శవం కుళ్ళిపోవటం ప్రారంభమైనదని అన్నారు.

పరనూరు గ్రామ మునసబు ఆ తరువాత సాక్ష్యం ఇచ్చాడు. "16 వ తేదీ ఉదయం 6 గంటలకు మా తలయారీ అన్నామలై వచ్చి ట్రంకురోడ్డు ప్రక్కన మొగ మనిషి శవం కనబడిందని చెప్పాడు. శవంమీద చొక్కా నెత్తురుతో తడిసివుందనికూడా చెప్పాడు. శవం వున్నచోట నెత్తురు ఏమీ కనబడలేదు. ఎక్కడో చంపి శవాన్ని ఇక్కడ పడవేసివుంటారు. వెంటనే వెళ్ళి శవాన్ని చూచి తాలూకా పోలీసుకు ఫిర్యాదుచేశాను. 9 గంటలకు సబ్ ఇన్‌స్పెక్టరు మరొక పోలీసువాన్ వచ్చారు శవాన్ని సోదా చేయగా రెండు పసిడి వ యలనోట్లు, మచిలీపట్నం డాకరు రసీదుబుకటి ఒక - ఖాళీ పాంఫ్లెట్లు, ఆంధ్రాబ్యాంకు ఖాళీ ఫారాలు, సూర్యనారాయణకు అందిన ఉత్తరం మొదలయినవి వున్నాయి అక్కడికి తూర్పుగా 20 అడుగుల్లో ఒక కత్తి దొరికింది. ఒక మహజరు తయారుచేశారు. నేను సంతకంచేశాను.

ఒజనామా అయిన తరువాత పరీక్షార్థం శవాన్ని చెంగల్పటు తీసుకొనివెళ్ళారు. 19 వ తేదీన ఒకడు వచ్చి శంకర్ దగ్గర కొన్న స్టేట్ బ్యాంగ్ కనబడిందని చెప్పాడు. నేను వెళ్లి ఆ పంచినితెచ్చి చెంగల్పట్ సబ్ ఇన్‌స్పెక్టరుకు పంపాను.

ఆకాశవాణి

శుక్రవారం, సెప్టెంబరు 11

హైదరాబాదు (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభాత 6-35 కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 7 తె. వా. 7-15 కె పుష్ప గానం 7-40 గాంధిచర్చ 8 ఆం. వా. 8-15 హిందీ వా. 8-30 ఉపాబిందూ: భజన్, గీత్.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 స్త్రీల కార్యక్రమము (హిందీ) 1-30 గీత్, భజన్ 1-50 తె. వా. 2 వీణ. నిలయవిద్వాంసుడు 2-10 ఉ. వా. 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 3-45 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే.)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూ నాటిక 6-45 ఉపాబిందూ. భజన్,గీత్, తె. వా. 7-15 గాంధిచర్చ (ఉర్దూ) 7-30 మద్రాస్‌నుండి రిలే) 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 కన్నడ, నాటిక 9-45 హిందూస్థాని గాత్రసంగీతం 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ. వలె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 ఎస్. ఎస్. రాజా 1-30 హైదరాబాద్ ఎవలె2 10నిలయవిద్వాంసుడు 2-10 క. పుష్ప 3.45 హైదరాబాద్ ఎ వలె.

(60.14 మీటర్లు)

సా॥ 6 00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆం. వా. 9-15 భక్త మకరంద్ 9-30 హైదరాబాద్ ఎ వలె 10.30 వార్తావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 (హైదరాబాద్ నుండి రిలే) 7 తె వా. 7-15 (హైదరాబాద్ నుండి రిలే) 7-40 (హైదరాబాద్ నుండి రిలే) 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమము 1 శ్రీరంగం గోపాలరత్నం 1-30 లలిత సంగీతం 1.50 తె. వా. 3-30 శ్రోతలు కోరిన పాటలు 3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మద్రాస్ నుండి రిలే 9 ఆం. వా. 9-15 రాగరసము: నాయకి9-30కన్నడ నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 9-45 ఎస్. గోపాలరత్నం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం, 7-00 తిరుప్పావై, 7-10 నేటి కార్యక్రమవివరణ (తమిళము), 7-15 త.వా. 7-30 తిరుచ్చి వలె, 8-00 మధురగీతం.

మ॥ 12-35 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (తమిళ) 1-00 మాదర్ నింప్పి, 1-30 గానమంజరి, 1-40 హిం. వా. 1-50 గీతమంజరి, 2.00 త. వా. 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (తమిళము).

సా॥ 5-30 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 5-45 (తిరుచ్చినుండి రిలే), 6-00 భజన్, 6-05 ప్రాంతీయ సెయిదిగళ్ (తమిళము), 6-15 (తిరుచ్చినుండి రిలే), 7-15 త. వా. 7-30 సంగీత కార్యక్రమం, 9-00 కదంబం, 9-15 (తిరుచ్చినుండి రిలే), 9-30 'ఎన్లల్ భారతి' 9-45 ద్వారం వెంకటస్వామినాయుడు: వయొలిన్, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41 32 మీటర్లు)

ఉ॥ 6.55 మద్రాస్ ఎ వలె 7-0 త. వా. 7-15 సంగీతమంజరి 7-30 మద్రాస్ ఎవలె 8 0 ఆంగ్ల మధురగీతం

(211.3. 31.28 మీటర్లు)

మ॥12-0 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12 30 మద్రాస్ ఎ వలె 1-0 కదంబం 1-30 ఆంగ్లమధుర గీతం 1-40 గీతమంజరి 1-50 తెలుగులో వా. 2-0 మధురగీతం 2-10 మద్రాస్ ఎవలె

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 6-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు 6-0 ఆంగ్ల వా. 6-5 మద్రాస్ ఎ వలె 6-15 డి. వి. వాసుదేవన్ 7-0 త. వా. 7-15 సంగీతమాల 7-30 మద్రాస్ ఎ వలె 9-0 ఆంగ్ల వా. 9-15 ప్రపంచ కార్యక్రమం: ప్రసంగం 9-25 వాద్యసంగీతం 9-30 పాశ్చాత్య సంగీతము. 30-10 ప్రసార సమాప్తి.

బేగంపేట విమానాశ్రయం అభివృద్ధి

ఇళ్ల యజమాని అప్పీలుపై హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఆగస్టు 31: బేగంపేట విమానాశ్రయమును అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం స్వాధీనము చేసుకున్న ఎనిమిది ఇళ్ళక్రింద వాని యజమాని మహబూబ్ షరీఫ్ అనే వారికి పాలీనా నూటికి రు 6 ల వడ్డీతో గాక దాదాపు 7 వేల రూపాయలు చెల్లించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి హైదరాబాద్ కలెక్టరును ఆదేశించారు.

శ్రీ షరీఫ్ పెట్టుకున్న రెండు అప్పీలును పరిష్కరిస్తూ న్యా॥ లు మనోహర పర్షద్, శ్రీ ఎ. శ్రీనివాసాచారిగారు పై తీర్పు ఇచ్చారు.

అర్జీదారుడు పరిహారం క్రింద రు 23490 రావాలని కోరగా కలెక్టరు 13, 490 లకు అవార్డు ఇచ్చినారు జిల్లా జడ్జికి అర్జీ పెట్టుకోగా వారు దానిని కొట్టివేశారు. దానిమీద ఈ అప్పీలు దాఖలయింది.

స్వతంత్రపార్టీ కేంద్రసంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 8: అక్టోబరు 6, 7 తేదీలలో జరుగనున్న కేంద్ర సంఘం సమావేశములను హైదరాబాద్ లో జరుపవలసిందిగా స్వతంత్రపార్టీ నిర్మాణసంఘం ఆహ్వానించింది. ఈ ఆహ్వానమును అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ మహాసభ అప్పుడే జరుగుతుందని లేకపోతే ముందుగానే జరుగుతుందనీ శ్రీ ఆర్. వెంకట సుబ్బారావు తెలియజేశారు.

ఆగ్నేయ రైల్వే

టెండరు నెం. PC/COS/4/69/1654/B/F3/59: 100 నెంబర్ల వీవ్ లాక్ యువ్‌మెంటు. డ్రాగ్ నెం. ఇతర ఎస్ (ఎస్) ఎస్‌వి-3360 (ఎల్ టెనెం. 1) ప్రకారమున్ను ఇతర ఎస్ స్పెసిఫికేషన్ ఎస్-10 ప్రకారమున్ను సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. బయానా సొమ్ము రు. 360 టెండరు ముగింపు తేదీ 29-9-59 మ॥ 12 గంటలు.

టెండరు ఫారములు క్రింది సంతకముదారు ఆఫీసు, ఆగ్నేయ రైల్వే, గార్డన్ రీచ్, కలకత్తా-23 (పి. సి. సెక్షన్) నుండి ఫారము 1 టికి రు. 2 (తిరుగు జమ రాదు.) వంతున చెల్లించి పొందవచ్చును ఈ సొమ్మును స్థానిక ఫరములు రైల్వే చీఫ్ క్యాషియర్ వద్ద చెల్లించి పొందిన రశీదు దాఖలుచేసి తీసికొనవలెను. ఇతర ప్రదేశాల ఫరములు సరి మనియార్డరు చేసి పొందవచ్చును.

రైల్వేవారు ఆమోదించిన కంట్రాక్టర్ల పట్టీలో లేని ఫరములు, ఇన్కంటాక్సు చెల్లించిన క్రమమైన సర్టిఫికేట్లు, ధరావత్తు సొమ్ము, టెండరు వెంట జతపర్చి పంపవలెను.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు.

ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలం

అవసరమని సభాపతి శ్రీ కాశీశ్వరరావు సూచన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, సెప్టెంబరు 4: ఆంధ్ర ప్రదేశకు ప్రత్యేక రైల్వేమండలాన్ని ఏర్పాటు చేయవలసినదిగా నేడిక్కడ జరిగిన దక్షిణ రైల్వే ఉద్యోగుల సంఘ మహా వేశంలో మాట్లాడుతూ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాశీశ్వర రావు కోరారు.

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ రామస్వామి ఇక్కడకు వచ్చిన సందర్భంగా రైల్వే ఉద్యోగులు లేదీటవిందు చేశారు. ఉద్యోగులు మంత్రికి తమ కోర్కెలను వివరిస్తూ విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు. ఈ సభ ప్రారంభమైంది. శ్రీ కాశీశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సుబ్బరామయ్య స్వాగతం చెప్పారు. సంఘం తరఫున యీ సంఘం ఉపకార్యదర్శి శ్రీ కె. సీతారామారావు విజ్ఞప్తి సమర్పించారు.

ఉపమంత్రి సమాధానం ఇస్తూ, ఉద్యోగులు తిరుపతి తామే బలీలు చెసే సందర్భంలో "పాస్‌లను" ఇచ్చే విలులేదన్నారు. ఆరునెలలు తాత్కాలిక ఉద్యోగాలలో ఉన్న వారిని శాశ్వతం చేయడంలో గల చిక్కులను వివరిస్తూ, రైల్వేలు తమ రాబడిలో కొంత భాగాన్ని ఇతరశాఖలకు కూడా ఇవ్వవలసి ఉన్నదన్నారు. రైల్వేశాఖ తన కార్యక్రమాలకయ్యే వ్యయంగా వేతరించాలని ప్రణాళికాసంఘం కోరుతుందని ఈ పంచవర్ష ప్రణాళికా కార్యక్రమాలకే 1500 కోట్లు కొవుతుందనీ అన్నారు. రైల్వే ఎంతో కృషిచేసి క్రిందటి సంవత్సరం 18 కోట్లు మాత్రం ఇతర శాఖలకు ఇచ్చిందనీ, ఈ సంవత్సరం ఈ మొత్తమైనా ఇవ్వడం కష్టం కావచ్చునని అన్నారు. సాధ్యమైనంత మంది ఉద్యోగులను శాశ్వతం చేస్తామన్నారు.

ఉద్యోగులను తొలగించడంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామనీ, యీ విషయంలో భయపడవలసిన అవసరం లేదనీ హామీ ఇచ్చారు.

షెడ్యూల్డు తెగలు, జాతులకు చెందిన వారికి ఉద్యోగాలలో కేటాయింపులు జరిపిన విషయాన్ని ప్రస్తావించి, ఆ విషయం పరిశీలిస్తామన్నారు.

రైల్వేలలోని ఉద్యోగాలకు రైల్వే ఉద్యోగుల పిల్లలకు ప్రాతినిధ్యం ఇవ్వడం కష్టమంటూ, సాధ్యమైనంతవరకూ ఈ కోర్కెను అమలు పరుస్తామన్నారు.

శ్రీ కాశీశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రలో మాదిరి రైల్వే మండలాలు ఉన్నాయనీ, బీహార్‌కు టెలీ సమన్వయ శాఖ పని చేయించేందుకు వీలుగా ఈ రాష్ట్రానికి ప్రత్యేక మండలాన్ని ఏర్పాటు చేయాలనీ చెప్పారు.

రైల్వే ఉద్యోగులు సమర్పించిన విజ్ఞప్తిలో ఈ మండలానికి డివిజనల్ సూపరింటెండెంటుగా శ్రీ మాధవ్ విలాస్ నియమితులైన తరువాత క్రమశిక్షణ నిర్వహణ చాలా కఠినంగా వున్నదని వివరించారు. ఉద్యోగులు కావాలని అడిగి వేయించుకునే బదిలీల సందర్భంలో కూడా వారికీ, వారి కుటుంబాలకూ "పాస్‌లను" ఇచ్చే ఏర్పాటును పునరుద్ధరించవలసినదిగానూ, రైల్వే ఉద్యోగుల పిల్లలకోసం తగినన్ని 3వ తరగతి, 4వ తరగతి రైల్వే ఉద్యోగాలను న్యాయంగా కేటాయించవలసినదిగానూ, టికెట్ కలెక్టర్ల ఉద్యోగ హోదాను పెంచి పై ఉద్యోగాలలోకి పంపించే విషయంలో ఒప్పందాన్ని సక్రమంగా అమలు చేయవలసినదిగానూ కోరారు. వేతనాల సంఘం సిఫార్సులను త్వరగా అమలు జరిపించవలసినదిగా కోరారు. రైల్వే ఉద్యోగుల నివాసవసతి సులభంగా అర్థ సౌకర్యాన్ని పొందించవలసినదిగానూ, శిక్షలను సాధ్యమైనంత తగ్గించి, ఇంతవరకూ జరిగిన అటువంటి సందర్భాలను పునఃపరిశీలన చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. రైల్వే ఆసుపత్రులలో పందమంది ఉద్యోగులకు ఒక్కొక్క మంచాన్ని ఏర్పాటు చేయించవలసినదిగా కోరారు. రైల్వేల వ్యవహార నిర్వహణ సమర్థవంతంగా జరిగే కృషిలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

"మంచుమనిషి" కోసం గాలింపు

అమెరికన్ బృందం యత్నం

కలకత్తా, సెప్టెంబరు 8: "మంచుమనిషి"కి సంబంధించిన రహస్యాలన్ని వివరించటానికి అమెరికా 5 జంతుశాస్త్రజ్ఞుడు శ్రీ విమన్ ....ల్ అధ్యక్షతన ఒక బృందం ......ంటోంది.

......ం మహారాజకుమార్ శ్రీ నాస్ గ్యాల్ శ్రీ కర్ల్ ఈ విషయం ఈ ...... పత్రికా విలేఖరుల సమావేశంలో ......ల్ని వివరాలు తెల్పారు. ఈ బృందంలో ఇద్దరు సభ్యులు ఉం... కొండ ......లలోను ... "మంచిమనిషి" కోసం ... ప్రభుత్వం వీరికి ... సహాయాన్ని అన్నింటినీ సమ...ంది.

...మనిషి" కోసం లోగడ ... పర్యటనలో అనేక బృం... గాలించారు. కాని ప్రయోజనం ...ంది.

ఆధునిక ఆంధ్ర సాహిత్యం

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి నిశిత విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 4: "ఈనాడు వస్తున్న సాహిత్యం చూస్తూ వుంటే గోతిపుకుతోంది. దినదినం కొత్త భావాలు కలుగుతున్నాయి. కట్టలు తెంచుకొని ప్రవహించే వరద నీటివలె వస్తున్న మార్పులను ఈనాటి సాహిత్య రచయితలు తమ రచనలలో ప్రతిబింబించలేకపోతున్నారు." అని దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు చెప్పారు.

శ్రీ ద్రోణంరాజు కృష్ణమూర్తిగారి సంపాదకత్వాన వెలువడుతున్న పత్రిక 'నవోదయ'ను ప్రారంభోత్సవం చేస్తూ శాస్త్రిగారింకా ఇలా అన్నారు: "యువ రచయితల్లో, కవుల్లో ముఖ్యంగా తమ చుట్టూ కనబడుతున్నది. వీళ్ళకి వ్రాయడానికి వస్తువులేక కనబడటంలేదు. కలుగుతున్న మార్పులను గురించి వీరు చురుకుగా మారడంలేదు. అందుకు పాతకు ఎక్కువగా ప్రాముఖ్యత ఇస్తూ పాత ఛక్కీ, పద్ధతి శైలి అవలంబిస్తున్నారు. జాతీయ వారప్రభావం కూడా ఇందుకు కొంతం కావచ్చు.

ఇవి కవులకు బలమైన రోజులు. నాటకాలకు కూడా మంచి భవిష్యత్తు కనబడుతున్నది. కాని వ్యాసరచనలో మనమింకా చాలా వెనుకబడివున్నాము. వ్యాసమంటే ఏమిటో దాని రూపము ఏమిటో మనకింకా తెలియదని చెప్పాలి. ఫలానా విధముగా వ్రాయండి అని రచయితలకు చెప్పలేం. కాని టాగూర్ చెప్పినట్లు ప్రతి రచయితకు స్వకీయమైన వ్యక్తిత్వము వుండాలి. అతని శైలిలో, రచనలో ఆ వ్యక్తిత్వం ప్రతిబింబించాలి. అల్లాగే చుట్టూ వున్న సమ జము, దాని సమస్యలు. ఈ విషయంలో గురజాడ ఇప్పటికీ అందరికీ ఆదర్శప్రాయుడు. కన్యాశుల్కం, వేదం వెంకటరాయశాస్త్రిగారి ప్రతాపరుద్రీయం 1897లో వచ్చాయి. ఆకాలంలో వాతావరణాన్ని అమందనలలో చూపించినవారు ఇతరులు ఎవరూ లేరు" అని చెప్పారు.

నిత్యనూతనమైన రచనతో కొత్త గొంతు వినిపించగలిగే పాతిక్కలి వేస్తునే నవోదయవారు కోరుతున్నారు."

శ్రీయుతులు త్రిపురనేని గోపీచంద్, బోయి భీమన్న, కుందుర్తి ఆంజనేయులు, కె. యల్. నరసింహారావు, శ్రీయుతులు వి. ఎస్. రమాదేవి, నాయని కృష్ణకుమారి మొదలైన పలువురు రచయితలున్నారు. ఈ సమావేశానికి శ్రీ తపీ ధర్మారావు అధ్యక్షత వహించారు.

పత్రిక పేరును సార్థకం చేసుకోమనీ, అంతరసి సంతృప్తి పొందాలని అనావశ్యమైన యత్నం చేయక తమ పాఠకుల అభిరుచి నిర్ణయించుకోని వారికి కావలసినవి వ్రాయించి ప్రకటించాలనీ సభాధిపతులు శ్రీ తపీ ధర్మారావు కోరారు. పాతికేళ్ళ సెగిస్తే ఏదో గుర్తింపు వస్తుంది, వారు కూడా తమతో తీసుకొని వెళ్ళి ఆలోచనచేసి వ్రాస్తే ప్రోత్సహించగలిగే సంపాదకుడు కళాసేవ, సాహిత్యసేవ చేయగలడని చెప్పారు.

కృష్ణమూర్తిగారు నవోదయ ప్రథమ సంచికను వచ్చినవారికి ఇచ్చారు. అంగీకారము, ఆహ్వానాలు పత్రిక నిర్వహణలో తనకు లభించగలవని ఆశిస్తూ అందరికీ కృతజ్ఞతలు సమర్పించారు.

వినోబా జయంతి ఉత్సవాలు

సెప్టెంబరు 11న గవర్నరుచే ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 7: ఈ నెల 11వ తేదీన హైదరాబాద్ గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్ వినోబా జయంత్యుత్సవములకు ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ సందర్భమున ఆంధ్ర ఆయుర్వేద మండలి అధ్యక్షుడు డాక్టరు లక్ష్మీపతి నాయకత్వమున వివిధ కేంద్రాలలో ఆరోగ్యయాత్రలు ప్రారంభమవుతవి. ఈయాత్ర 11 తేదీన విజయవాడవద్ద ప్రారంభమై సెప్టెంబరు 18వ ముగుస్తుంది. అనుకూలమైన స్థలాల్లో ఆరోగ్యకేంద్రాలను, గురుకులములను ఏర్పాటు చేస్తారు.

ఈ ఉత్సవములకు అధ్యక్షత వహించుటకు గాను సేవాగ్రామం నుండి అఖిలభారత శాంతి సేన సమావేశకర్త శ్రీమతి ఆశాదేవీ ఆర్యనాయకం 11వ తేదీన విజయవాడ వస్తున్నారు. ఈ యాత్రలో సర్వోదయ మండలి పంచాక్ శ్రీ ప్రభాకరీ జీ, సర్వోదయ కార్యకర్తలు కూడా పాల్గొంటారు.

కార్యక్రమం వివరాలు విజయవాడ సెప్టెంబరు 11, తెనాలి 12, నెల్లూరు 13, బద్వేలు (కడపజిల్లా) 14, అనంతాశ్రమం 15 కర్నూలు 16 మహబూబ్ నగరం 17 హైదరాబాద్ 18.

20 తేదీన హైదరాబాద్‌లో ఈ బృందం గవర్నరుతో విందారగిస్తారు. సాయంత్రం జరిగే బాలల మహాసభలో గవర్నరు సర్వోదయ పాత్రను ప్రారంభిస్తారు.

యావన్మంది పాల్గొని ఈ యాత్రను జయప్రదం చేయవలసిందిగా కోరుతూ డాక్టరు లక్ష్మీపతి వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

దుర్గామహాయజ్ఞం

హైదరాబాద్, సెప్టెంబరు 7: శ్రీ స్వామి ప్రసన్నదాసుగారు ఆధ్వర్యాన సెప్టెంబరు 9న తేదీన హిమాయత్ నగర్ నారికగూడ 'ఉత్తరనివాస్'లో 'దుర్గామహాయజ్ఞం' జరుగుతుంది.



మధ్యప్రాచ్యరక్షణదళానికి చెందిన అమెరికన్ పతాకనౌక సెప్టెంబరు 9వ తేదీన మద్రాసురేవుకు వచ్చింది. మద్రాసులో రెండురోజులపాటు వుండి సెప్టెంబరు 11న ప్రయాణమవుతుంది.

రియర్ అడ్మిరల్ జేమ్స్ ఆర్. లీ

మద్రాసు రేవుకు వచ్చిన అమెరికన్ పతాక నౌకలో వీరున్నారు. జేమ్స్ ఆర్. లీ మధ్యప్రాచ్యంలో అమెరికన్ నౌకాదళాధిపతి: పతాక నౌకాధిపతి కెప్టెన్ ఇ...రా.

శ్రీ కృశ్చేవ్‌కు పూర్తి సైనిక మర్యాదలు

వాషింగ్టన్‌లో కార్యక్రమం వివరాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 7: సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఈ నెల 15వ తేదీ ఉదయం 8 గంటలకు సెంట్ ఆండ్రూస్ వైమానిక బలస్థావరానికి చేరుకున్నప్పుడు ఆయనకు పూర్తి సైనిక మర్యాదలు జరుగుతవి.

శ్రీ కృశ్చేవ్‌ను ఆహ్వానించటం కోసం అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ విదేశాంగమంత్రి శ్రీ హెర్టర్ ప్రభృతులు ఇక్కడ ఉంటారు. సోవియట్ ప్రధాని మొదటి రెండు రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయం ప్రకటించింది.

సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి ఆహ్వాన సంఘంలో సభ్యులుగా ఉన్నారు. శ్రీ కృశ్చేవ్ అమెరికా పర్యటనలో వీరు ఆయన వెంట ఉంటారు.

శ్రీ కృశ్చేవ్, వాషింగ్టన్‌లో ఉండే ఆ రెండు రోజులు అధ్యక్షుని అతిథిభవనం అయిన బ్లెయిర్ హౌస్‌లో మకాము చేస్తారు.

అధ్యక్షుణ్ణి తొలిసారిగా కలుసుకొని మాట్లాడటానికి వీరు, మధ్యాహ్నం ఒకటిన్నరకు ప్రభుత్వ భవనానికి పోతారు.

సోవియట్ ప్రధాని గౌరవార్థం, అధ్యక్షుడు, శ్రీమతి ఐసెన్‌హోవర్ లు ఆ సాయంత్రం విందు చేస్తారు.

ఢిల్లీలో దలైలామా కృషి విఫలం

టిబెట్ సమస్యను సమితికి నివేదించ అన్ని రాజ్యాల విముఖత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: తమ టిబెట్ అంశాన్ని సమితిలో ప్రతిపాదించటానికి ఏ దేశంయొక్క మద్దతును కూడా దలైలామా ఇంతవరకు సాధించలేకపోయారు. సమితి వచ్చే సమావేశంలో ఈ అంశం ఏదో రూపంలో వచ్చేటట్లు చేయటానికి వీరు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

టిబెట్ విషయాన్ని సమితిలో కొత్తగా ప్రస్తావింపచేయటంలో దలైలామా విఫలమయ్యేటట్లయితే, టిబెట్‌పై చైనా దురాక్రమణను గురించి 1950లో ఎల్ సాల్వడార్ చేసిన ఫిర్యాదును పునరుద్ధరింపటానికయినా దలైలామా యత్నించారని ఇక్కడి టిబెట్ వర్గాలవారిద్వారా తెలుస్తున్నది. ఈ వివాదాన్ని ఉభయులు సమంగా తోటి పరిష్కరించటానికి అవకాశం ఇవ్వటంకోసం బ్రిటిష్ ప్రతినిధి అభ్యర్థనపై యీ విషయం అప్పట్లో వాయిదాపడ్డది.

దలైలామా ఇక్కడికివచ్చిన మొదటిరోజునే బ్రిటిష్ హైకమిషనరును కలుసుకొని ఎల్ సాల్వడార్ ఫిర్యాదును పునరుద్ధరింప జేయవలసిందిగా కోరారు. ఎల్ సాల్వడార్ ఫిర్యాదు పునరుద్ధరించే అవకాశాన్ని గురించి ఇక్కడి నిపుణులు విభిన్న అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు.

ఇండియా ఆఫీసు గ్రంథాలయం

బ్రిటిష్ ప్రతినిధి వ్యాఖ్య

లండన్, సెప్టెంబరు 8: ఇండియా ఆఫీసు గ్రంథాలయం, కామన్వెల్ సంబంధాల కార్యాలయంలో చెక్కు చెదరకుండా ఉన్నదనీ, ఇక్కడ ఉన్న గ్రంథాలకు సంబంధించిన మైక్రోఫిల్మ్‌ను భారత, పాకిస్తాన్ దేశాలు ఎవ్వరైనా కొనుక్కోవచ్చుననీ బ్రిటిష్ ప్రతినిధి ఒకరు నిన్న అన్నారు.

ఈ గ్రంథాలయాన్ని తరలించుకునేందుకు సంయుక్తంగా ప్రయత్నించాలని ప్రధాని శ్రీ నెహ్రూ, అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ బ్రిటిష్ ప్రతినిధి పైప్రకటన చేశారు.

1917లో భారత, పాకిస్తాన్ దేశాలకు స్వాతంత్ర్యం లభించినప్పుడు బ్రిటన్‌కు ఈ గ్రంథాలయం "వారసత్వం"గా లభించిందని, అప్పటినుంచి దీనిలో అనేక కొత్త గ్రంథాలను చేర్చటం జరిగిందనీ ఈ ప్రతినిధి తెల్పారు. 1956-57లో ఈ గ్రంథాలయం నుంచి ?,298 సంపుటాలను చదువరులు అరువు తీసుకున్నారనీ, మొత్తం 8,424 మంది చదువరులు గ్రంథాలయానికి వచ్చారనీ, 9,229 మైక్రోఫిల్మ్‌ను కొన్నారనీ ఆయన అన్నారు.

'దేహదారుఢ్య ప్రోత్సాహ ఉద్యమం'

కేంద్ర విద్యాశాఖ పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: ప్రజలు తమ దేహదారుఢ్యాన్ని గుర్తించగలిగేందుకు, కేంద్ర విద్యాశాఖ త్వరలో జాతీయస్థంగా "దేహదారుఢ్య ప్రోత్సాహ ఉద్యమం" ప్రారంభించాలని సంకల్పించింది.

ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టడం ఇదే ప్రథమం. జాతీయ వ్యాయామ విద్యాప్రణాళికలో భాగంగా కేంద్ర వ్యాయామ విద్యాసలహా సంఘం ఈ పథకాన్ని రూపొందించింది.

ఈ పథకానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వం ఒక చిన్న పుస్తక రూపంలో వెలువరించింది.

దేహదారుఢ్యాన్ని కనుగొనేందుకు స్త్రీల కోసం, పురుషులకోసం విడివిడిగా పరీక్షలు రూపొందించారు. వయస్సులో చిన్నా పెద్దా తారతమ్యాలను బట్టి ఈ పరీక్షలను జూనియర్ పరీక్షలు, సీనియర్ పరీక్షలు అని రెండు విభాగాలు చేశారు. ప్రతి పరీక్షలోను కష్టాన్ని బట్టి మూడు ప్రమాణాలు నిర్ణయించారు.

వివిధ వయో వర్గాలకు అనుకూలంగా రూపొందించిన ఈ పరీక్షలలో హైజంప్, లాంగ్-జంప్, షాట్‌పుట్, క్రికెట్ బంతి విసురుట, సైకిల్ స్వారీ మొదలైన ఏడు అంశాలు ఉంటాయి.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, సెప్టెంబరు 8: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 12వ తేదీ ఉదయం బయలుదేరి విజయవాడ వెళ్లి 14వ తేదీన తిరిగివస్తారు.

పబ్లిక్ వర్కు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 8వ తేదీన కొంగలలో నాగార్జునసాగర్ ఎడమకట్ట టన్నెల్‌కు వెళ్లి 10 తేదీకి వస్తారు.

రివిన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి విశాఖపట్నం, విజయనగరం, కాకినాడ, విజయవాడ, మచిలీపట్నంల పర్యటనకు 7వ తేదీన బయలుదేరి 14వ తేదీన తిరిగివస్తారు.

కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య 8వ తేదీన మెదకుజిల్లా సిద్దిపేటవెళ్లి ఆ రాత్రికే తిరిగివస్తారు.

నేర నిరోధక చట్టం క్రింద 77 మంది నిర్బంధం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: ఈ ఏడు జూన్ 30వ తేదీనాటికి వివిధ రాష్ట్రాలలో నేరనిరోధక (ప్రివెంటివ్ డిటెన్షన్) చట్టం క్రింద మొత్తం 77 మందిని నిర్బంధంలో ఉంచటం జరిగిందని ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

ఆయా రాష్ట్రాలలో నిర్బంధింపబడిన వారి సంఖ్య: పశ్చిమ బెంగాల్-53 మంది; బొంబాయి 9 మంది; అస్సాం-ముగ్గురు; పంజాబ్-ముగ్గురు; మధ్యప్రదేశ్ ఇద్దరు; బీహార్-ఒకరు; రాజస్థాన్-ఒకరు; ఢిల్లీ-ముగ్గురు; మణిపూరు-ఇద్దరు.

భార్యకువచ్చిన ఉత్తరాలు చించిచూచే హక్కు

రోం, సెప్టెంబరు 6: భార్యశీలాన్ని గురించి అనుమానం ఉన్నట్లయితే, ఆమెకు వచ్చే ఉత్తరాలను చించిచూచే హక్కు వ్యాయుతికి భర్తకు ఉన్నదని రోం న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.

ఉత్తర ప్రత్యుత్తరాల రహస్యాన్ని కాపాడుకొనే హక్కు రాజ్యాంగం ప్రకారం తనకు ఉన్నదని తన భర్త రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రవర్తించాడని ఒకావిడ న్యాయస్థానంలో దావా వేసింది. భర్త పేరు సీనర్ తార్చియోర్ తన భార్యకు వచ్చిన ఒక ఉత్తరాన్ని ఆయన న్యాయస్థానంలో చూపించి, దీన్ని బట్టి తన భార్య వ్యభిచారి అని రుజువు అయిందని చెప్పారు. తను భార్య నుండి విడిపోయేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. (ఇటలీలో విడాకులకు అవకాశం లేదు.)

ఈలోగా భార్య చేసిన ప్రత్యారోపణను విచారించి, ఇతరులతో భార్య ప్రవర్తనను ఒక కంట కనిపెట్టే హక్కు ఎలాగో, ఉత్తరప్రత్యుత్తరాలు చించిచూచే హక్కు కూడా భర్తకు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది.

కేరళగవర్నరు సలహాదారు

శ్రీ పి. వి. ఆర్. రావు నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: కేరళలో రాష్ట్రపతిపాలన సమాప్తమయ్యేవరకు ప్రస్తుతం మైసూరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ పి. వి. ఆర్. రావు, గవర్నరు డాక్టర్ రామకృష్ణరావుకు సలహాదారుడుగా నియుక్తులయ్యారు.

రాష్ట్రపతి పాలనకు అనుగుణంగా కేరళ కమ్యూనిస్టు పరిపాలనను పరిదిద్దటానికి లోగడ తపాలాశాఖ డైరెక్టరు జనరల్ శ్రీ వి. శంకర్‌ను పంపటం జరిగింది. రవాణాశాఖ అనుమతించినట్లయితే వీరినే గవర్నరుకు సలహాదారుడుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వం భావించింది. కాని శ్రీ శంకర్‌ను పంపటానికి రవాణాశాఖకు వీలుకలుగనందువల్ల, ఈ పదవికి మరొకరిని వెతుకవలసి వచ్చింది.

శ్రీ రావును పంపడానికి మైసూరు ప్రభుత్వం అంగీకరించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జట్టి వెల్లడించారు.

తేనెటీగలు సరఫరా చేస్తానని మోసం

అనుమానంమీద వరదరాజ్ అరెస్టు

హైదరాబాదు, సెప్టెంబరు 7: తేనెపరిశ్రమ పరికరాలు సరఫరా చేస్తానని మోసంచేసి డబ్బు సంపాదిస్తున్నాడనే అనుమానంమీద పోలీసులు ఇటీవల టి. జె. వరదరాజ్ అనేవానిని నిర్బంధంలోకి తీసుకున్నారు. ఏడు కేసులకు సంబంధించి పోలీసులు నేరారోపణ పత్రం దాఖలు చేశారు.

ఇతను జవాన్ని మోసంచేసేటీగుఇల్లా వుండేది. వరదరాజ్ తేనెటీగల పరిశ్రమకు కావలసిన పరికరాలు సరఫరా చేస్తానని చెప్పి అడ్వాన్సులు తీసుకుంటూ వుండేవాడు. ఈవిధంగా అనేకమంది వద్ద రు 15లు చొప్పున తీసుకున్నాడు. కొంతమందివద్ద రు 30ల వరకు కూడా తీసుకున్నాడు.

ఇతని మోసానికి గురిఅయినవారిలో స్థానిక మహ్యామిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, హిందూస్థానీ చర్చి ఉద్యోగి, సికింద్రాబాదు చర్చి ఫాదర్ సుపీరియర్, సికింద్రాబాదు బాలికా ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉన్నతపాఠశాల ప్రిన్సిపాల్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది, హైదరాబాదు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వున్నారు.

పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ హనుమంతునాయుడు ఆదేశం మీద సీనియర్ ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకటరమణారావు ఈ కేసును దర్యాప్తు చేశారు.

లావోస్ పరిస్థితి

బ్రిటన్, రష్యాలకు ఉత్తర వియత్‌నాం విజ్ఞప్తి

హాంకాంగ్, సెప్టెంబరు 7: "లావోస్‌లో అమెరికా జోక్యాన్ని నిరోధించడానికి తగు చర్యలు జరపవలసి అభ్యర్థిస్తూ ఉత్తరవియత్నాం (వియత్ మిన్) ప్రధాని శ్రీ ఫామ్ వాన్ డాంగ్ బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌కు ఒక సందేశం పంపారని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించినది. ఆయన నిన్న సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోకు కూడా అలాంటి సందేశం పంపారు.

బ్రిటన్, రష్యా దేశాలు 1954లో జరిగిన జెనీవా సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహించినవి.

సమితి ప్రధానకార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్‌కు పంపిన సందేశంలో లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘాన్ని పునరుద్ధరించాలని శ్రీ ఫామ్‌వాన్‌డాంగ్ విజ్ఞప్తి చేశారు.

బ్రిటిష్ ప్రతినిధి పరిశీలన

లండన్, సెప్టెంబరు 7: లావోస్ దర్శించి అక్కడి పరిస్థితి గురించి బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌కు నివేదించడానికి ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమిషనర్ జనరల్ సర్ రాబర్ట్ స్కాట్ వెంటనే బయలుదేరి వెళ్ళుతున్నారు.

ఆయన రేపు లావోస్ రాజధాని వియన్‌షియన్ చేరుకొంటారని, అక్కడి బ్రిటిష్ రాయబార కార్యాలయోద్యోగులతో సంప్రతింపులు జరుపుతారని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ప్రకటించారు. సర్ రాబర్ట్ స్కాట్ మే 28 నుంచి సెలవులో బ్రిటన్‌లో ఉన్నారు. శ్రీ లాయిడ్‌తో సుదీర్ఘమైన సంభాషణలు జరిపారు.

లావోస్ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం క్రిందటి శనివారం రష్యాకు ఒక కొత్త ప్రతిపాదన చేసినదని కూడా విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటించారు.

ఆగ్నేయాసియా సంధి సంస్థకు విజ్ఞప్తి?

బాంకాక్, సెప్టెంబరు 7:— లావోస్‌లోని పరిస్థితి విషమిస్తున్నదని, ఐక్యరాజ్యసమితి సత్వరమే చర్య జరపకపోతే లావోస్ ప్రభుత్వం ఆగ్నేయాసియా సంధి సంస్థ సహాయం అర్థించవలసివస్తుందని లావోస్ విదేశాంగ మంత్రి శ్రీ ఖాంఫన్ పాన్యా నేడు ఇక్కడ ప్రకటించారు.

ఆయన ఆగ్నేయాసియా సంధిసంస్థ కార్యదర్శి శ్రీ పోతే సారాసిన్‌ను కలుసుకున్నారు. సేనలు పంపి తోడ్పడమంటూ లావోస్ చేసిన విజ్ఞప్తిని సమితి నిరాకరించితే ఆగ్నేయాసియా సంధి సంస్థ సైనిక సహాయాన్ని లావోస్ అర్థించే విషయమై వారు చర్చించినటు తెలుస్తున్నది.

శ్రీ డి. కేశవులు మృతి

హైదరాబాద్, సెప్టెంబరు 8: జాగీర్ల ఋణసరిష్కార మండలి రిజిస్ట్రారు శ్రీ డి. కేశవులు నిన్న ఉదయం చనిపోయారు. కొద్దికాలంగా వీరు అస్వస్థులుగా వుంటున్నారు. వీరికి తల్లి, భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆ మండలి అధ్యక్షుడు, సభ్యులు, సిబ్బంది, నిజామత్ అతియాత్ సిబ్బంది సమావేశమై శ్రీ కేశవులు మృతికి సంతాపం తెలిపారు.

139 జపాన్ దేశ లఘుపరిశ్రమల కుటీర పరిశ్రమల పుస్తకము ఖరీదు రు. 8. Anand Book Depot, Durgiana, (6) Amritsar.

ట్రేడ్ మార్కులను, డిజైనులను, పేటెంట్లను కొత్తిట్లు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందు వివరములు ఉచితంగా పంపెదము. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి:
L.R. Swami, Royapettah Madras 14.

Hi-Fi లో శ్రేష్ఠమైనవి టెలిఫంకన్ (జర్మనీ) వారి నిర్మాణం

అద్భుతమైన 3 స్పీకర్లు హై ఫిడిలిటి శబ్దగ్రహణ శక్తి అమర్చబడి ఉండుట వల్ల మీరు హెచ్చు స్థాయిలోను, మంద్ర స్థాయిలోను స్పష్టంగా శబ్దములు వినవచ్చును. దీని కూడా...విలువైన కాబినెటు రూపము... శబ్దగ్రహణ నిర్మాణము... వినుతులు వినదగిన వారందరికీ తప్పక సంతృప్తి పరచగలదు.



మోడల్ నెం 2668 WK-Hi-Fi

TELERAD PVT. LTD., Bombay-10.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు

ఓబుల్‌రెడ్డి మద్రాసు ప్రైవేట్ లిమిటెడ్.

31, జనరల్ పాటర్స్ రోడ్, మద్రాసు-2. ఫోన్ నెం: 84880

డిస్ట్రిక్టు డీలర్లు:- 1. గుంటూరు: పి. ఓబుల్ రెడ్డి & కంపెనీ 2. హైదరాబాద్ హింద్ ఎలెక్ట్రానిక్స్, 3. నెల్లూరు: పి. ఓబుల్ రెడ్డి & కంపెనీ 4. విజయవాడ: నేషనల్ ఎలెక్ట్రికల్ అప్లయన్సెస్. 5. విశాఖపట్నం: ఇంటర్నేషనల్ రేడియో సర్వీసు డీలర్లు: 1. చిత్తూరు: పాపులర్ ట్రేడింగ్ కంపెనీ 2. ఏలూరు: కిసాన్ ఇంజనీరింగ్ కంపెనీ 3 కాకినాడ: పెనుపూడి ఎలెక్ట్రికల్ స్టోర్స్ 4. మచిలీపట్నం: వాణిజ్య & కంపెనీ 5. ప్రొద్దుటూరు: శేషశాయి రేడియో హౌస్ 6. రాజమండ్రి: శ్రీరామ కార్పొరేషన్ 7. సికిందరాబాద్: భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ 8. తెనాలి: రేడియో సేల్స్ & సర్వీసు.

కాల్గేట్ టూత్ బ్రష్ మీ దంతములను ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచునట్లుగా తయారైనది!



శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును....లోపలిభాగమును, వెలుపలిభాగమును ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచును.... మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టి పరచును! కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగా నుంచండి.

4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు

★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి

అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును!

శాశ్వతమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా మన్నుతుంది!

TB/G/12 T

ఈ అడ్వర్టయిజుమెంటు చదవటానికి మీ కెంతసేపు పడుతుంది?



మీరు చదువుట మొదలుపెట్టిన క్షణంలో భారత దేశమంతటిలోనూ, 5000 మంది వారికి నచ్చిన 'సిజర్సు' సిగరెట్టును వెలిగించారు.

మరు నిముషంలో ఇంకొక 5000 మంది వెలిగించారు.

మీ 'సిజర్సు'ను యిప్పుడే వెలిగించండి. ఆ సిగరెట్టు అఖరయే లోపున 50,000 మంది సిజర్సు సిగరెట్టును కాలుస్తూ వుంటారు.

ఇప్పుడు మీరీ విషయం ఆలోచిస్తున్నారు కదూ?

ఇప్పటికి 45 సంవత్సరములకు పైగా 'సిజర్సు' సిగరెట్లు సాటిలేని ప్రజాదరణను పొందినవి. దానికి కారణం విశదమే— ఈ సిగరెట్టు మంచిది కనుక.

విల్స్ సిజర్స్

మీరు గమనించవలసినది ముఖ్యంగా సిగరెట్టు.

30 నయా పైసలకు 10 సిగరెట్లు

68/308

Issued by The Imperial Tobacco Company of India Limited

గంటల పంచాంగం

వికారినామ సం॥ భాద్రపద శు॥ అష్టమి 1959 సం॥ సెప్టెంబరు 10 గురువారం శు॥ అష్టమి 14-31 జ్యేష్ఠ 15-11 వర్జ్యం 22-45 ల 24-16 వ.
శు॥ నవమి సెప్టెంబరు 11 శుక్రవారం శు॥ నవమి 12 28 మూల 13-53 వర్జ్యం 12-22 ల 13-53 వ వర్జ్యం 23-3 ల 24-35 వ.

ఆంధ్రపత్రిక

ఒడిలోయని ముసుంచని
వరవర యుప్రియము తని మనంబున కగు దా
పొందుకు వని పీయుకని
వరాయిబుము వరవధర నవముల శిల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ భాద్రపద శు॥ అష్టమి
గురువారం

చైనా దురాక్రమణ: అధికారపత్రం

భారత చైనాలమధ్య పొడచూపినది కేవలం మనస్పర్థ మాత్రం కాదు తీవ్ర వైమనస్యమే నని, టిబెట్ వ్యవహారం ఇందుకు ప్రధాన కారణం కాదని మొన్న పార్లమెంటుకు ప్రభుత్వం అందజేసిన అధికార పత్రం వల్ల తేలిపోయింది. అంతేగాక 1954 నుంచీ-ఈ తగాదా రాజుతుండడం బట్టి చైనా పంచశీల పేరిట భారతదేశంతో కపట మైత్రి నెరపుతున్నదనికూడా ఋజువైంది. "సహజీవనానికి ఉభయదేశాలు కుదుర్చుకున్న పంచశీలను అవకాశాన్ని బట్టి కొన్ని కొన్ని సందర్భాలలో అనుసరించ నక్కరలేదని, అవకాశవాదం వతుగా ఉంటే చాలని చైనా ప్రభుత్వ ధోరణి అయినట్లు కన్పిస్తోంది" అని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి మే 23న చైనా రాయబారి ప్రకటనకిచ్చిన సమాధానంలో స్పష్టం చేశారు. ఇప్పుడు భారత ప్రధాని సరిహద్దు రేఖ విషయంలో చైనా ప్రధాని ఆడిన మాట తప్పారని ఆరోపించారు. చైనా నిజాయితీ మర్యాద ఏపాటిదో లోకానికి, ముఖ్యంగా భారతీయులకు బహిర్గతమైంది. టిబెట్ విషయంలో భారత ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ వచ్చిన ప్రముఖులకు ఇదికనువిప్పు కావచ్చు.

అధికారపత్రంలో భారత ప్రధాని చైనా ప్రధానికి వ్రాసిన రెండు ఉత్తరాలు, రెండవ ఉత్తరానికి చౌఎన్‌లై ప్రత్యుత్తరము ఉన్నాయి. ఇవిగాక సరిహద్దు అతిక్రమణలను గురించి ఉభయదేశాల మధ్య నడచిన 34 పత్రాలు కూడా ఇందులో ఉన్నాయి.

వీటన్నింటిని పరిశీలించిన పిదప, ఈ సరిహద్దుల వివాదం సులభ పరిష్కార సాధ్యం గాదని, ఒకఉద్దేశ్యాన్ని,వ్యూహాన్ని మనస్సులో పెట్టుకొని చైనా వ్యవహరిస్తున్నదని తెలుసుకోవచ్చు. ఎదిరి ప్రాంతాలను ముందుగా ఆక్రమించుకొని బేరమాడగల స్థితిలో ఉండలనే, చైనా అభిమతం. కానిచో ఒకవైపు సంప్రదింపులద్వారా తేల్చుకోగలమంటూ, మరొకవైపు దురాక్రమణ కొనసాగించడానికి అర్థమేమి. భారత భూభాగాలను చైనావిగా చూపుతూ ప్రచురించిన తప్పుడు మ్యాపుల విషయమై శ్రీ నెహ్రూ 1958 డిసెంబర్ 14 న వ్రాసిన ఉత్తరానికి జవాబుగా "అనేక దశాబ్దాలుగా చైనాలోఉంటున్న మ్యాపులనుబట్టి వీటిని తయారుచేయడమేంది. నరేలు అవీ జరగకుండా, సరిహద్దులకు సంబంధించిన దేశాలను సంప్రదించకుండా మార్పులు చేయడం తగదు. అట్లా మార్పులుచేయడంవల్ల ప్రభుత్వం ప్రజల అభిశంసనకు గురి అవుతుంది. ప్రస్తుతానికి యథాస్థితి పాటించాలి" అని చౌ ఎన్ లే సూచించారు.

ఇంతవరకూ కొమింటాంగ్ ప్రభుత్వం ప్రకటించినమ్యాపులే వాడుకలో ఉన్నవనీ, మాకేమీ తెలియదనీఅన్న చైనాప్రభుత్వం నిజోద్దేశ్య మేమిటో ఇప్పుడు బయటపడింది. యథాస్థితి పాటించడము అంటే చైనా ఆక్రమించుకొని ఉన్న భారత ప్రాంతాలను మనం ధారాదత్తం చేసుకోవాలన్నమాట. ఉభయ దేశాల సరిహద్దు గీత దుర్గమారణ్య ప్రాంతాలగుండా వెళ్లడంచేత, మన కాపలా స్థావరాలను రాకపోకల సౌకర్యాన్ని బట్టి సరిహద్దుకు చాలా ఇవతలగా నెలకొల్పుకోవడం జరిగింది. చైనా ప్రధాని సూచన ఆమోదిస్తే సరిహద్దుకు ఇవతలగా చైనావారు ఆక్రమించిన స్థావరాలు మనకు కాకుండా పోయే ప్రమాదం ఉంది. 1954 లో ఈ పరిహద్దు సంగతి ప్రస్తావించక పోవడానికి 'అదను' రాలేదని చౌ అన్నారంటే భారత సరిహద్దుకు సైన్యాలను పంపే అవకాశం ఇంకా అప్పటికి రాలేదని తాత్పర్యం.

భారత భూభాగంపై చైనా దురాక్రమణ కలాపం 1956 లోనే ప్రారంభమైంది. అయితే మొన్న ఆగస్టు 27 న ఈశాన్య ప్రాంతంలో జరిగినది పెద్ద సంఘటన కావడంచేత ఈ వ్యవహారం బయటికి పొక్కక తప్పలేదు. ఈ సరిహద్దు సంఘటనలపై మనం పంపిన 23 పత్రాలలో 11 పత్రాలకు చైనా సమాధానమిచ్చింది. ఆగస్టు 28 న పంపిన పత్రానికి పంపిన సమాధానం వివరాలు ఇంకా వెల్లడికాలేదు. ఈఅన్నింటిలో చైనాధోరణి ఒక్కటే; దురాక్రమణచేసినది తాము కాదని,మనమేనని. అయితేఏయే తేదీలలో ఎక్కడెక్కడత మపై దురాక్రమణ జరిగినదీ మాత్రం చెప్పదు; కేవలం సరిహద్దు కాపలాకు నియుక్తులైన కొద్దిమంది చైనా ప్రాంతంపై దురాక్రమణ జరిపారనీ, వందలు వేలసంఖ్యలో ఉన్న ప్రత్యర్థిసేనలపై కాల్పులు జరిపారని విశ్వసించడం సాధ్యమా?

అనేక శతాబ్దాలుగా స్థిరపడి ఖచ్చితమైఉన్న, భారత దేశ సరిహద్దులను ఉల్లంఘించి, దౌర్జన్యం ద్వారా సరిహద్దు వివాదాన్ని తేల్చుకోగలమని చైనా భావిస్తున్నట్లయితే అది గర్హ్యమే కాగలదు. భారతజాతి అంగుళమైనా తమ భూభాగాన్ని వదులుకోదు; దురాక్రమణకు తగిన సమాధానం ఇవ్వగలము అని ప్రధానమంత్రి ప్రకటించారు.

"భారత దేశం మాకు శత్రుదేశంకాదు. తూర్పున అమెరికా శత్రువుగాక, భారత దేశంతో కూడా శత్రుత్వం తెచ్చుకొనే టంత బుద్ధిహీనమైన దేశంకాదు మాది." అని చైనా రాయబారి 1959 మే 16 న ప్రకటించారు. చైనా మనస్ఫూర్తిగా కోరుతున్నది ఇదే అయినట్లయితే ఈ దురాక్రమణకాండ ఇంతటితో కట్టిపెట్టి, చెడిన సంబంధాలను పునరుద్ధరించుకొనడం అవసరం.

ఇకనైనా చైనా ధోరణిలో మార్పు రానిచో, భారతప్రధాని ఇంతవరకూ అనుసరిస్తూ వచ్చిన విదేశాంగవిధానాన్ని పునస్సమీక్షించుకోవడం అవసరం.

ముంద్రా వ్యవహారం:

"పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిఫార్సులు సహేతుకమే"

ఆఫీసర్ల ప్రవర్తనపై లోక్ సభలో విమర్శలకు శ్రీ పంత్ సమాధానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: దేశీయ వ్యవహారాల మంత్రి పండిట్ గోవింద వల్లభపంత్ నేడు లోకసభలో ముంద్రా కంపెనీల వాటాలను జీవిత భీమా కార్పొరేషన్ చేత కొనిపించడంలో ఆఫీసర్లు నిర్వహించిన బాధ్యతలను గురించి జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ఈ విషయమై కేంద్రపబ్లిక్ సర్వీస్ కమిషన్ తన బాధ్యతను సక్రమంగాను, సహేతుకంగాను నిర్వహించిందని అన్నారు.

ఈ వ్యవహారంతో సంబంధం వున్న ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. పటేల్ మీద ఆరోపణలను ఉపసంహరించి, కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కామత్‌ను అభిశంసించాలని కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేసిన సిఫారసులను చర్చలో పాల్గొన్న సభ్యులు విమర్శించారు. (ఈ చర్చ వివరాలను విడిగా ప్రచురిస్తున్నాము-ఎడిటర్.) ఈ విమర్శలను దేశీయ వ్యవహారాల మంత్రి సమాధానం చేబుతూ కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ "స్పష్టమైన, క్లుప్తమైన, సహేతుకమైన" నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందని అన్నారు. తాను వచ్చిన నిర్ణయాలకు గల కారణాలను కూడా ఆధారాలతో వివరించిందని అంటూ పండిట్. పంత్ ఇలా అన్నారు:

"కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిఫారసులను ప్రభుత్వం పాటించాలనే దీర్ఘకాల సంప్రదాయం వుంది. ఇలా జరిగితీరాలని పార్లమెంటు ఉభయ సభలవారు గట్టిగా వాదిస్తున్నారు కూడాను అందువల్లనే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌మీద సభ్యులు చేసిన విమర్శలకు నాకు విచారాన్ని కలిగిస్తున్నాయి. సర్వీస్ కమిషన్ సభ్యులు గౌరవించదగిన వారు. విజ్ఞులు తమకు అప్పగించిన పెట్టిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించగల శక్తి సామర్థ్యాలను కలిగివున్న వారని తెలుసుకున్న పిమ్మటనే కమిషన్ సభ్యులుగా నియమించబడినవారు. అలాంటివారు తమకు కలిగిన అభిప్రాయాలను బట్టి ప్రభుత్వానికి సముచితమైన సిఫారసులు చేస్తూ వుంటారు."

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేసిన సిఫారసులు ప్రకారం శ్రీ పటేల్ మీద ఆరోపణలు ఉపసంహరించి శ్రీ కామత్‌ను అభిశంసిస్తూ భారత ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని నేను లోకసభవారు ఆమోదించారు. ఈ వారను మేము నిన్ననే ప్రకటించాము. సం॥

దేశ శ్రేయస్సు దృష్ట్యా, ఈ వ్యవహారంలో మొత్తం పరిస్థితులను బట్టి ఇలాంటి తీర్మానాన్ని ప్రభుత్వం చేసిందని కూడా తన సమాధానంలో దేశీయ మంత్రి చెప్పారు. శ్రీ పటేల్ మీద ఆరోపణలను ఉపసంహరించాలని చేసిన నిర్ణయం సమంజసమైనదని అంటూ ఇలా అన్నారు.

శ్రీ పటేల్ విషయమై ప్రభుత్వం చేసిన నిర్ణయం విజ్ఞతతో కూడివుంది. అవ్యక్తిగట్టి శిక్ష విధించ దగినవాడే అయినప్పటికి, ఇందులో నుంచి పోయేదేమీ లేనప్పుడు, కొంతతగ్గి, అవ్యక్తిపట్ల ఉదారంతో వ్యవహరించడం సముచితమే కాగలదు. ఒక వేళ గట్టి శిక్ష విధించినా, ఆయనను విధిగా సర్వీసునుంచి రిటైర్ కావాలని చెప్పవలసివుండేది. అలాంటిసూచనను పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులలో ఒకరైన శ్రీ శివమణ్యంపిళ్ళై తన విభిన్నాభిప్రాయంలో సూచించారు. చివరకు శ్రీ పటేల్ కూడా, ఈ వ్యవహారంలో ప్రభుత్వం ఒకనిర్ణయానికి రావడానికి ముందుగానే తనను పదవినుంచి విముక్తి చేయాలని కోరివున్నారు. కనక ఈ వ్యవహారంలో ఆయన విషయంలో నివరకు కనిపించిన ఫలితంకూడా వాంఛనీయంగా లేదుంది."

"ఈ వ్యవహారంలో శ్రీ పటేల్ దురుద్దేశ్యంతో వ్యవహరించాడని చెప్పడానికి ఆధారం ఒక్కటికూడా లేదు. ఆయన దాదాపు 30 సంవత్సరాలు ప్రభుత్వంలో అమూల్యమైన సేవ చేశారు. ఆ విషయాన్ని ఇప్పుడు పూర్తిగా విస్మరించడానికి వీలులేదు. తనకు అప్పగించిన పెట్టినపనిని శక్తివంచనలేకుండా, పట్టుదలతో, ఉత్సాహంగా చేసుకుంటూ పోవడం నేను ఆయన ప్రత్యేకత. ఈ వ్యవహారంలో కూడా ఆయన అలాగే చేశాడు కాని వేరెదురుద్దేశ్యమేమీలేదు. కనక అలాంటి పరిస్థితులలో ప్రభుత్వం అనుసరించిన పద్ధతి సముచితమైనదని సభవారు అంగీకరించాలి.

"ఇక భీమా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కామత్, చట్టరీత్యాను, టెక్నికల్‌గాను తప్పుచేశాడు. భీమా కార్పొరేషన్‌కు ఆయన ప్రధానాధికారి. ఆ హోదాలో ఆయన మరింత జాగ్రత్తగా వుండితీరాలి. అందుకు తగినట్లుగానే ఆయన ఈ వ్యవహారంలో తన బాధ్యత తను పూర్తిగా ఆమోదించారుకూడా.

లోక్ సభలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: శ్రీ హరిదాస్ ముంద్రాకు చెందిన కంపెనీల వాటాలను జీవిత భీమా కార్పొరేషన్ చేత కొనిపించడంలో నిర్వహించిన పాత్రకుగాను ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ హెచ్.ఎం. పటేల్‌ను నిర్దోషిగాను, భీమా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ జి. ఆర్. కామత్ ను అభిశంసించాలని కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారు సిఫారసు చేసినందుకుగాను నేడు లోక్ సభలో నిశితవిమర్శలు జరిగాయి.

ఈ వ్యవహారంపై వివియన్ బోస్ బోర్డు సమర్పించిన నివేదిక, కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేసిన సిఫారసులు, దీనిపై భారతప్రభుత్వం చేసిన తీర్మానం నేడు లోక్ సభలో చర్చకు వచ్చాయి. నేటిచర్చ అసమగ్రంగా ముగింపు అయింది: రేపుకూడా ఈ చర్చ కొనసాగుతుంది.

నేడు అయిదుగంటలసేపు జరిగిన ఈ చర్చను, వివిధ పార్టీలకు చెందిన 16 మంది ఇతరసభ్యులతో కలిసి తీర్మానాన్ని ప్రతిపాదించిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెచ్. సి. మథుర్ ప్రారంభించారు. చర్చలో పాల్గొన్న అన్ని పార్టీల సభ్యులు కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిఫారసులను విమర్శించారు.

ముంద్రా కంపెనీలవాటాలను జీవిత భీమా కార్పొరేషన్ చేత కొనిపించడంలో మాజీ - ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి, శ్రీ పటేల్‌కు, శ్రీ కామత్‌కు, భీమా కార్పొరేషన్ మెనేజరు శ్రీ వైద్యనాథన్‌కు పూర్తి బాధ్యతకలదని, ఇందుకు సంబంధించిన నిందను వీరందరూ ఎంతో కొంత భరించవలసి వుంటుందని శ్రీ మాథుర్ వాదించారు. కేంద్రపబ్లిక్ సర్వీసు కమిషన్ చేసిన సిఫారసులను ప్రభుత్వం నిరాకరించి వున్నట్లయితే, పార్లమెంటు, ప్రజల మన్ననలను అది పొంది వుండేదన్నారు. కావలసినంత సాక్ష్యం కనిపిస్తూ వుండగా, ఈ వ్యవహారానికి మూలకారకుడైన శ్రీ హెచ్. ఎం. పటేల్‌ను నిర్దోషిగా ఎంతో న్యాయంగా కేంద్రపబ్లిక్ సర్వీసుల కమిషన్ నిర్ణయించడం శోచనీయమన్నారు. ఇందులో వ్యక్తిగతంగాను, రాజ్యాంగ రీత్యాను కూడా మాజీ - ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారికి బాధ్యత కలదన్నారు.

శ్రీ బి. ఎస్. ఓ. పరులేకర్ (కమ్యూనిస్టు-బొంబాయి) చాగ్లా కమిషన్ నివేదికను, వివియన్‌బోసుబోర్డు దర్యాప్తును తాను ఆమోదిస్తున్నట్లుగా చెబుతూ, వానితోపాటు కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిఫారసులనుకూడా చూస్తే, అది ఎంత నిరుపయోగమైనదో తేలిపోతున్నదన్నారు. శ్రీ పటేల్‌ను, ప్రభుత్వాన్ని కూడా తప్పించి, నిర్దోషిత్వాన్ని నిరూపించాలనే ప్రయత్నం దానిలో కనిపిస్తున్నదని చెప్పారు. ఈ వ్యవహారంలో నిజం బయట పెట్టించడానికి చాగ్లా కమిషన్, బోస్‌బోర్డు చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు: వారి కృషి జయప్రదమైవుంటే, ఈ వ్యవహారం గాధ చాలా జుగుప్సాకరంగానూ, దారుణంగాను వుండేదని, ఇంకొందరు పెద్దలు ముసుగునుంచి బయటపడి, వారి నిజస్వరూపం కానవచ్చేదన్నారు.

శ్రీ ఎస్. ఎన్. ద్వివేది (పి.ఎస్.పి. ఒరిస్సా) ఈ వ్యవహారంలో ప్రభుత్వం ప్రవర్తన, దేశంలోని ప్రజాస్వామిక వ్యవస్థ పునాదులను కదిపివేసిందని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నిజాయితీతో కూడినదృక్పథాన్ని చూపలేదని, చివరకు పార్లమెంటు అభిమతాన్నికూడా తీర్చలేదని చెప్పారు: ప్రధానమైన సూత్రాలకంటే, వ్యక్తిగతమైన అభిమానాలపై ప్రభుత్వం మొగ్గు చూపిందని స్పష్టంగా కానవస్తున్నదన్నారు.

శ్రీ జగన్నాథరావు (కాంగ్రెస్ ఒరిస్సా) శ్రీ పటేల్ నిర్దోషి అనే నిర్ణయానికి ప్రభుత్వం రావడం సహజమేనని అన్నారు. "ఈ వ్యవహారానికి రాజ్యాంగరీత్యా బాధ్యత మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గారిదే అయినప్పటికి, వ్యక్తిగతంగా ఆయన బాధ్యత ఎంతమాత్రం లేదు. అయినప్పటికీ, ఆయన రాజీనామా చేయడంద్వారా ఇతరులకు మార్గదర్శకులైనారు. అసలు ఇలాంటి వ్యవహారాలను పార్లమెంటు కమిటీ విచారణకు పెట్టాలి. దాని నివేదికను సభవారి ముందు చర్చకు వుంచడం మంచిది. భీమా కార్పొరేషన్ వ్యవహారానికి సంబంధించిన ఈ నివేదికలను ఆధారంగా తీసుకొని సివిల్ ఉద్యోగులను చిత్తం వచ్చినట్లుగా విమర్శించడానికి సభవారు ప్రయత్నించరాదు. ఆఫీసర్ల బాధ్యతలను విమర్శిస్తూనే, ఉద్యోగులలో నైతికబలం తగ్గిపోకుండా చూడవలసిన బాధ్యతకూడా తమమీద కలదని సభవారు గుర్తించాలి."

ముంద్రా కంపెనీల వాటాలను జీవిత భీమా కార్పొరేషన్‌వారు కొనడం "పొరబాటున చేసిన పనేయానికి ప్రతిఫలంగా" జరిగిందని వివియన్ బోస్ బోర్డు నివేదికలో జరిగిన వాదనను పండిట్ పంత్ ఖండించారు. ఏ పార్టీకి ఎవ్వరూ ఎలా సహాయంచేస్తున్నది, ఎవ్వరికి వారు ఆలోచించుకుంటే పూర్తిగా తెలుస్తుందనికూడా చివరకు దేశీయాంగమంత్రి చెప్పారు.

అందువల్లనే అయనను అభిశంసించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచించింది. దానిని ప్రభుత్వంకూడా ఆమోదించింది:"

"ఇక మాజీ-ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి పేరును ఈ చర్చలో ఉదాహరించడం మంచిదికాదని నా అభిప్రాయం: మనమిప్పుడు, ఇద్దరు ఆఫీసర్ల ప్రవర్తన వారిమీద జరిగిన దర్యాప్తు నివేదికలను గురించి మాత్రమే చర్చిస్తున్నాము. ఈ వ్యవహారంలో మాజీ-ఆర్థికమంత్రిని ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని నిందించవలసినదేమీ లేదన్న అభిప్రాయానికి ఇదివరకే నేను ప్రకటించాను. ఈనాటికి అదే అభిప్రాయాన్ని కలిగివున్నాను."

కలకత్తా అల్లర్లలో 33 మంది మరణం

671 మందికి గాయాలు: 12 వేల అరెస్టులు

కలకత్తా, సెప్టెంబరు 8: గతివారంలో కలకత్తాలోను, హౌరాలోను, 24 పరగణాలలోను జరిగిన నాలుగురోజుల అల్లర్లలో మొత్తం 39 మంది మరణించినట్లు ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేటిరాత్రి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. ఇందులో ఒక పోలీసుతో సహా 13 మంది గుంపుల దౌర్జన్యాలవల్ల చనిపోయారన్నారు.

మొత్తం 671 మంది గాయాలు తగిలాయని, వారిలో 187 మందికి తగిలినవి తీవ్రమైన గాయాలని చెప్పారు.

ఆ వ్యవధిలో మొత్తం 12 485 మంది అరెస్టు చేయబడ్డారని, అందులో 1785 మందికలకత్తాలో నివారని చెప్పారు. వీరిలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టుచేసిన 101 మంది సహా మొత్తం 3843 మంది జైళ్లలో వున్నారు. 8480 మందిమీద కేసులు విచారణలోను, అందులో కొందరు బెయిల్ మీద వున్నారు.

ఆహారపరిస్థితి

ముఖ్యమంత్రితో ప్రతిపక్షాలవారి చర్చలు

కలకత్తా, సెప్టెంబరు 8: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి. రాయ్, రాష్ట్రంలోని ఆహార పరిస్థితికి సంబంధించిన విషయాలన్నింటిని తన రాష్ట్రంలోని ముగ్గురు ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు శ్రీ భూపేష్ గుప్త, శ్రీ త్రిదిబ్ చౌదరి, శ్రీ అరవింద్ ఘోషల్ కు అందజేయగలనని వాగ్దానం చేశారు.

వారితో రెండు దఫాలు సమావేశమైనప్పటికి డాక్టర్. రాయ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వీరు తనకు సూచించిన విషయాలు కొన్ని అఖిల భారత ఆహారవిధానానికి సంబంధించినవిగా వున్నందున, మరింతగా పరిశీలనలు జరపవలసిన అవసరం కలదన్నారు. రాష్ట్ర ఆహారపరిస్థితి, కలకత్తా - హౌరాలలోని తాజా పరిస్థితిని గురించి ఈముగ్గురు ప్రతిపక్ష సభ్యులు నేడు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రితో సమాలోచనలు జరిపారు. కరువు నిరోధక సంఘం నాయకులతో కూడా వీరు చర్చలు కొనసాగించారు.

ఈ సమాలోచనల అనంతరం రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త నేడొక ప్రకటన చేస్తూ పశ్చిమ బెంగాల్ ఆహారపరిస్థితిని గురించి అధికారవర్గాలు చెప్పే గణాంకాలసంగతి ఎలావున్నప్పటికీ, రాష్ట్రంలో ఆహారవిధానం అమలులో ఎక్కడో ప్రధానమైన లోపం కలదనే భావం ఢిల్లీలో కలదన్నారు. కావలసిన మేరకు కేంద్రంనుంచి బియ్యం సప్లయిలు జరుగుతున్నప్పుడూ, రాష్ట్ర ప్రజలకు రేషన్ గింజల సప్లయి ఎర్పాట్లను ప్రభుత్వం ఎందువల్ల చేయదని ప్రశ్నించారు: "పరస్పరం విరుద్ధమైన ఈ తగువులు 47 జారీచేసిన" రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ పి. సి. సేన్ వెంటనే కేంద్ర ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ వలెనే రాజీనామా చేసి తీరాలన్నారు. 'కేంద్ర ఆహారమంత్రి, ప్రధాని, విరిద్దరిలో ఎవ్వరో ఒకరు రాష్ట్రప్రభుత్వం ఆహ్వానిస్తే రాగలరని, అలా చేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు.

హైదరాబాద్, సెప్టెంబరు 8: శ్రీశైలంలో గోశాల నిర్మాణానికి శ్రీమతి శివలింగమ్మ రెండువేల రూపాయలు విరాళముగా ఇచ్చారు. ఈ గోశాల నిర్మాణానికి వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. కొద్దిరోజుల్లో ఈ గోశాలకు ఢిల్లీనుండి కొంది శికులుజాతికి చెందిన ఇరవై ఆవులను తెప్పిస్తున్నారు.

రాష్ట్రాల పునర్విభజన: ఇందిర వైముఖ్యం

దేశ ఆర్థికస్థితి, ఐక్యత దెబ్బతినగలవని హెచ్చరిక

పఠాన్‌కోట్, సెప్టెంబరు 8: ఇప్పటిరాష్ట్రాల పునర్విభజనోద్యమాన్ని కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి నిశితంగా విమర్శించారు. రాష్ట్రాల పునర్నిర్మాణం దేశ ఆర్థికవ్యవస్థకు మరింత నష్టదాయకమని, దేశసమైక్యత విచ్ఛిత్తికికూడా దారితీయగలదని ఆమె హెచ్చరించారు.

బహిరంగసభలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ ప్రజలు తాము ఈ రాష్ట్రానికి చెందుతామని ఆరాటంవారలమని భావించడంమాని తాము భారతీయులమన్న ఒక్క భావాన్నే అలవరుచుకోవలెనని విజ్ఞప్తి చేశారు. సాంస్కృతిక సంలీనమంటే ఒక ప్రాంతంలో వార్దులు గిరిగీసేయడం కాదని ఆమె అన్నారు. విభిన్న సంస్కృతులవారు ఒకరినొకరు గౌరవంగా చూసుకోవడం ద్వారా ఏకం కావడమే సాంస్కృతిక సంలీనమన్నారు.

దేశవిదేశ సమస్యలగురించి కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రస్తావించి దేశ విభజన దుష్పరిణామాలను సాహసంతో ఎదుర్కొన్న పంజాబీలు యిప్పుడు పరిస్థితులను గమనించి మొత్తం దేశానికి మార్గదర్శకులు కాగలరని తాను విశ్వసిస్తున్నానని చెప్పారు.

కొందరుకుటుంబాలనీతిలను పెరవెర్చుకొనడంకోసం తీవ్రాందోళనలు సాగించడము, ఐక్యతను భంగపరిచి కలతలు వృద్ధిచేసే ఉద్యమాలు సాగించబడము తగదని శ్రీ ఇందిరాగాంధి వక్కాణించారు. ప్రతివ్యక్తి స్వప్రయోజనం కంటె దేశాభ్యుదయం ప్రధానంగా ఎంచవలెనని ఉద్బోధించారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ దర్బారా సింగ్ శ్రీమతి ఇందిరాగాంధీకి స్వాగతం పలుకుతూ పంజాబ్‌రాష్ట్ర పునర్విభజనోద్యమాన్ని సహించవీలవని స్పష్టపరిచారు. సమాకార వ్యవసాయంపై కాంగ్రెస్ చేసిన తీర్మానం అమలులో పంజాబ్ ప్రజలు పూర్తిగా సహకరించగలరని ఆయన హామీయిచ్చారుకూడా.

50 వేల రూపాయల కాన్కసమర్పణ

జలంధర్, సెప్టెంబరు 8: కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి పఠాన్‌కోటనుంచి నేడిక్కడకు వచ్చారు. జలంధర్ పౌరులుఆమె గౌరవార్థం సభ ఏర్పాటు చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ సెన్‌రాజ్ శ్రీమతి ఇందిరగాంధీకి 50 వేల రూపాయలు కానుకగా సమర్పించారు.

కాంగ్రెస్ అధ్యక్షురాలు నేడే కారులో యిక్కడనుంచి లూధియానాకు బయలుదేరి వెళ్లారు. పంజాబ్ ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ కూడా ఆమెవెంట వెళ్లారు.

బొంబాయి విభజన: ఆనె సూచన

కొత్తఢిల్లీ, సెప్టెంబరు 8: బొంబాయి రాష్ట్ర విభజన సమస్యను పరిశీలించే నిమిత్తం భాంతీయుల గౌరవాభిమానాలు చూరగొని, స్వతంత్రంగా వ్యవహరించగల ముగ్గురు లేక అంతకంటే ఎక్కువమంది సభ్యులతో ఒక సంఘాన్ని సూచించవలసిందని పార్లమెంటులో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎమ్. ఎస్. ఆనే కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధికి వ్రాసిన ఒక లేఖలో సూచించారు.

కాంగ్రెస్ కార్యవర్గం ఇటీవల చేసిన తీర్మానం ప్రకారం కాంగ్రెసు అధ్యక్షురాలు సంప్రతింపులు పరిమితంగానే జరపగలరని సమస్యల లోతు తరచిచూచే అవకాశంకూడా లేదని, ఇటువంటి సంభావనలు ప్రజాభిమానాన్ని, విశ్వాసాన్ని పొందజాలవని ఆయన విమర్శించారు.

లావోస్ పరిశీలన సంఘం

(1 వ పేజీ తరువాయి)

వియత్ మిన్ సైన్యాలు సరిహద్దుకు ఆవలినుంచి లావోస్ భూభాగంపై కిరికిర్ని కాల్పులు జరిపినవి. నాలుగు వేలమంది కమ్యూనిస్టు సైనికులు 31 మైళ్ళదూరం లావోస్‌లోనికి చొరబడి కొనివచ్చారు. శత్రుసైన్యాలు మాసేన లకుమించి ఉన్న కారణంచేత నే లావోస్ ప్రభుత్వం సమితి సహాయాన్ని అర్థించవలసి వచ్చిన"దని శ్రీ పామ్ న్యా అన్నారు.

వియత్ మిన్ ఖండన

హాంకాంగ్, సెప్టెంబరు 8: లావోస్ లోని కమ్యూనిసు తిరుగుబాటువారులకు వియత్ మిన్ సైన్యాల మద్దతు ఉన్నదంటూ లావోస్ పదాతి బలాధ్యక్షుడు జనరల్ బువానే రతికోనే నిన్న చేసిన ఆరోపణ "దుస్సాహసంతో చేసిన దూషణ" అని వియత్ మిన్ ప్రభుత్వ విదేశాంగ శాఖప్రతినిధి నేడు విమర్శించారు.

లావోస్ ఈశాన్య ప్రాంతంలోని ఫాంగ్ సాలీ - రాష్ట్రంలో దాదాపు మూడు వియత్ మిన్ బెటాలియనులు ఉన్నవని జనరల్ బువానే ప్రకటించారు.

"ఇది పూర్తిగా నిరాధారమైనదీ కల్పించినది. అమెరికా సామ్రాజ్యవాదులు, ఆగ్నేయాసియాసంధి సంస్థకు చెందిన దురాక్రమణ పరులు ఇత్తోధికంగా లావోస్‌లో జోక్యం చేసుకొనడానికి సాకు" అనికూడా వియత్ మిన్ విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారని నవచైనావార్తా సంస్థ ప్రకటించినది.

శామ్‌న్యూకోట పతనం?

వియన్‌షియన్, సెప్టెంబరు 8: శామ్‌న్యూవా రాష్ట్రంలోని శామ్‌న్యూ కోట విడిచిపెట్టి రావలసినదని అక్కడి సైన్యాలకు ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్టు నేడు ఇక్కడ ప్రకటించారు. ఆ కోటపై కమ్యూనిస్టుతిరుగుబాటుదారులు దాడి ప్రారంభించారు.

కోటచుట్టూఉన్న అరణ్యాలతో నిండిన పర్వతప్రాంతంలో గెరిల్లాపోరాటానికి సంసిద్ధం కావలసినదని అసైన్యాలను ఆదేశించినట్లు తాత్కాలిక విదేశాంగమంత్రి శ్రీ శిరక్ ఎన్. చంపాసక్ చెప్పారు.

శామ్‌న్యూకోట ప్రాంతంలో 700 మంది వియత్ మిన్ సైనికులు, దాదాపు 80 మంది పాథెట్ లావో తిరుగుబాటుదారులు ఉన్నట్లుగా వార్తలు వచ్చినవని, వాటిని ధృవపరచడానికి ఆధారం లేదనికూడా ఆయన అన్నారు.

నూనది వెంబడి వేటన్న అయిదుకోటలను కమ్యూనిసులు వశపరచుకున్నారు. ఇవి వియత్ మిన్ సరిహద్దుకు సమీపంగా ఉన్నవి. అక్కడినుంచి శామ్‌న్యూవానగరం చుట్టుతిరిగి శామ్‌న్యూకోట చేరుకోనబోతున్నారని అకోటను మరికొలదిరోజులలో నే ముట్టడించవచ్చునని శ్రీ చరిపాగిక్ వివరించారు.

'కృష్ణమీనన్ పోవాలి'

చైనా సేనను తరమాలి

బొంబాయి సభ తీర్మానం

బొంబాయి, సెప్టెంబరు 8: ప్రజాసోషలిస్టు, స్వతంత్ర, భారతీయ జనసంఘపార్టీలు నేడు ఏర్పాటు చేసిన ఒక బహిరంగసభలో దేశరక్షణశాఖ ఇతరులకు అప్పగించాలనీ, భారత భూమిని ఆక్రమించిన విదేశీసేనలను, తరిమికొట్టటానికి వెంటనే గట్టిచర్యలు తీసుకోవాలనీ భారతప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

ఈ సభకు శ్రీ ఎ. డి. గోర్వాలా అధ్యక్షత వహించారు. సుమారు 700 మంది హాజరైనారు. ఈ తీర్మానం వోటుకు పెట్టబడినప్పుడు ఒకేఒకవ్యక్తి వ్యతిరేకత ప్రకటించగా మిగతావారు ఆ ధ్వనిని ఉద్దేశించి 'దేశద్రోహి' అని కేకలు వేశారు.

ఈ సభలో మొత్తం 6 గురు ప్రసంగించారు. వారందరూకూడా అంతర్జాతీయ కమ్యూనిజం, భారతీయ కమ్యూనిస్టుల విషయంలో దేశం జాగ్రత్తగా వుండాలని, శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇక రక్షణమంత్రిగా వుండకూడదని అన్నారు.

శ్రీ ఎం. ఆర్. మసానీ ప్రధానమంత్రి ప్రస్తుతం అనుసరిస్తున్న విదేశాంగవిధానం దేశానికి వినాశం తెచ్చిపెడుతుందన్నారు. కమ్యూనిజంతో గట్టిగా వ్యవహరించటం మంచిదని కొనసాగవటం తప్పు అనీ, తనకు ప్రణిపాతం చేసినవారినే చైనా గౌరవిస్తున్నదనీ, తనతో సహజీవనంకోరే భారతదేశంవంటి దేశాలపై దురాక్రమణలు సాగిస్తున్నదనీ ఆయన అన్నారు.

లడక్‌లో భారతప్రాంతాన్ని చైనా సేనలు ఆక్రమించుకొన్న సంగతిని పార్లమెంటుకూ, ప్రజలకూ తెలియకుండా రెండు ఏండ్లు దాచిపెట్టారని, ఈనాడుకూడా వాళ్ళను వెళ్ళగొట్టటానికి ఏమి చేస్తున్నారో ప్రజలకు తెలుపటంలేదనీ, రక్షణమంత్రిగా వున్నవారు, ఇంతవరకూ వారు చూపుతూ వచ్చిన కమ్యూనిస్టు సానుభూతి వల్ల, దేశంయొక్క, సైనికదళాలయొక్క విశ్వాసాన్ని కోల్పోయారనీ, అయినాకూడా ప్రధానమంత్రి దేశహితంకంటే శ్రీ కృష్ణమీనన్ స్నేహానికే ఎక్కువ అధిక్యమిచ్చారనీ శ్రీ మసాని అన్నారు.

శ్రీ పీటర్ అల్వారెస్ కమ్యూనిస్టు చైనా వెనుక హిట్లర్ మాట్లాడిన ధోరణిలోనే మాట్లాడుతున్నదన్నారు. ఇక్కడ మన దేశంలో ప్రజలు 'హిందీ చినీ భాయ్ భాయ్' అని ఘోషిస్తూంటే, అటు ఆదేశం మూడు సంవత్సరాలనుంచి మన ప్రాంతాలను ఆక్రమించుకొంటోందని, ప్రభుత్వం ఈ సంగతిని ప్రజలకు ఇదివరకే ఎందుకు తెలపలేదో తెలియటంలేదనీ ఆయన అన్నారు.

శ్రీ గోర్వాలా చైనా టిబెట్టులో రోడ్లు, విమానాశ్రయాలు నిర్మించిందనీ, కొన్ని సంవత్సరాలుగా అక్కడ సైనిక సమీకరణలు జరుగుతూ వస్తున్నాయనీ, అయినా రక్షణమంత్రి శ్రీ మీనన్ ఈ సంగతులను ప్రజలకు తెలపలేదని అన్నారు. శ్రీ కృష్ణమీనన్ 'అసలు కమ్యూనిస్టు' అని శ్రీ గోర్వాలా అన్నారు.

బ్రిటన్లో ఎన్నికలు

అక్టోబరు 8 న

లండన్, సెప్టెంబరు 8: బ్రిటన్‌లో ఎన్నికలు అక్టోబరు 8 వ తేదీన జరగగలవని నేడు అధికారరీత్యా ప్రకటన జరిగింది.

ఇప్పటి పార్లమెంటులోని సభ్యులను రద్దుచేయాలని ప్రధానమంత్రి చేసిన సూచనకు బ్రిటిష్ రాణి అంగీకరించిందని కూడా ఈ ప్రకటనలో వుంది: దానికి అనువుగానే పార్లమెంటు ఉభయసభలు సెప్టెంబరు 15వ తేదీన సమావేశమై, ఇక తమ సమావేశాలు రద్దు కావాలని తీర్మానించడానికి ఏర్పాట్లు జరిగాయి.

అక్టోబరు 8 న జనరల్ ఎన్నికల అనంతరం కొత్త పార్లమెంటు, అక్టోబరు 20 న సమావేశమై సభాపతిని ఎన్నుకొని, 27 వ తేదీనుంచి అధికారరీత్యా సమావేశాలను ప్రారంభిస్తుంది.

1955 మేనెలలో ఇప్పటి పార్లమెంటు ఎన్నిక జరిగింది. చట్టరీత్యా వచ్చేఏడాది ఆరంభంలో కాని ఈ శీతకాలంలో కాని ఎన్నికలు జరగవలసివున్నాయి. దేశంలోని పరిస్థితుల దృష్ట్యాను, అంతర్జాతీయంగా జరగనున్న ప్రముఖమైన సమాలోచనల దృష్ట్యాను తమకు ఎవ్వరు ప్రాతినిధ్యం వహించాలో నిర్ణయించే అవకాశం ప్రజలకు యివ్వడానికి వీలుగా ఈ సమయంలో ఎన్నికలను తాను ఉద్దేశించినట్లు బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్‌మిలన్ నేడొక ప్రకటన చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేటు ఎన్నికలు

హైదరాబాద్, సెప్టెంబరు 8: ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేటుకు రిజిస్టర్డు పట్టభద్రుల నియోజకవర్గం నుండి శ్రీయుతులు గోపాలరావు ఏక్బోటే, మహమ్మద్ యూనస్ సలీం, ఎ. రంగారావు, ఎ. సీతారాంరెడ్డి, రాజారాజేశ్వరరావులు పోటీలేకుండా ఎన్నికైనారు.

మిక్కీమౌసూ, మిత్రులూ ★ వాల్ట్ డిస్నీ



ధాన్యం ధర పెరుగుదల

రాష్ట్ర సోషలిస్టు పక్షం విమర్శ

హైదరాబాదు, సెప్టెంబరు 7:— మిల్లు యజమానులు, భూస్వాములు, టోకువ్యాపారులు కలిసి ఆడుతున్న నాటకం మూలంగానే ఆహారధాన్యాల ధరలు పెరిగిపోతున్నాయని రాష్ట్ర సోషలిస్టు పార్టీ విమర్శించింది.

నేగునూరులో పార్టీ రాష్ట్రసంఘ సమావేశం శ్రీ బి. రత్నసభాపతి అధ్యక్షతను జరిగింది. ఆహారధాన్యాలకు న్యాయమైన ధరలు నిర్ణయించాల్సిందిగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది. కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం, తదవిధానాల వల్లను, కేరళలో జోక్యం చేసుకొన్నందున కేంద్ర ప్రభుత్వము ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయని అభిప్రాయం వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్షాలు, కాంగ్రెసు సభ్యులు 98 మంది మంత్రివర్గంపట్ల అవిశ్వాసం వెల్లడించినా ప్రభుత్వం రాజీనామా చేయకపోవటం సరియైనదికాదని కనుక గవర్నరే మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని కోరింది. ఒరిస్సా, కేరళల పట్ల కేంద్రం భిన్నవిధానాలు అనుసరించినందుకు విమర్శించింది.

భూమి తగాదాలో పినతండ్రి హత్య

నేరస్థునికి మరణశిక్ష

హైదరాబాదు, సెప్టెంబర్ 7 — పినతండ్రి అమీర్ అలీ అనే ఆసామిని హత్యచేసిన నేరమునకు మెదకుజిల్లా సెషన్సుజడ్జి శ్రీ నజుముద్దీన్ కోహీర్ వాసి ఇబ్రహీం అలీకి మరణశిక్ష విధించారు.

ఇబ్రహీం అలీ, అమీర్ అలీలకు భూమివిషయమై తగాదా వున్నటు నేరారోపకుల ద్వారా తెలుస్తున్నది. 1959 ఏప్రిల్ 2వ తేదీ ఉదయం అమీర్ అలీ ప్రాతఃకాలపు మరుగుకు వెళ్తూవుండగా ఇబ్రహీం అలీ వానిమీదపడి గొడ్డలితో తీవ్రంగా గాయపర్చారు. తత్ఫలితంగా అమీర్ అలీ చనిపోయారు. పోలీసులు విచారించి హత్యానేరం ఆపాదించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఎచ్. వి. మహేంద్రకరును నిర్వహించారు. శ్రీ షా అలీ హుస్సేనీ ముద్దాయి తరుపు వాదించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టీ

హైదరాబాదు, సెప్టెం. 7: కర్నూలు జిల్లా జడ్జి శ్రీ మోచర్ల శ్రీరామమూర్తిని శ్రీ బి. వి. హెచ్. నారాయణమూర్తి స్థానే తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం సభ్యుడుగా నియమించారు. వీరు 1960 అక్టోబరు 24 వరకు ఈ పదవిలో వుంటారు.

ఆసియా దూరప్రాచ్యాల ఆర్థిక సంఘము, న్యూఢిల్లీలోని ఐక్యరాజ్యసమితి ఆర్థిక వ్యవహారాలసంస్థ కలిసి భూమి త్రవ్వకం కార్యకలాపాల పరిశీలనానికి ఏర్పాటుచేసిన సభావేశానికి న్యూఢిల్లీలో సెప్టెంబరు 7 వ తేదీ భారత ప్రభుత్వ నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ ప్రారంభోత్సవం జరిపారు. ఆస్ట్రేలియా, చైనా (ఫార్మోజా), ఫ్రాన్స్, పర్షియా, జపాన్, ఉత్తర బోర్నియో, దక్షిణ వియత్ నామ్, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, బ్రిటన్, రష్యా దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

వీరవేణి మరణానికి గన్నేరు విషం కారణం

పీచుపాలెం వాస్తవ్యురాలిహత్యా నేరం: ముద్దాయిలు నిర్దోషులని తీర్పు

ఏలూరు, సెప్టెంబరు 4: "వీరవేణి గన్నేరు విషంతిని మరణించినట్లు సాక్ష్యాన్ని బట్టి ఋజువవుతోంది. వీరవేణి ముఖం మీదా, శరీరం అంతటా నిందితులు విపరీతంగా కొట్టారని ఆరోపించారు కానీ, శవ పరీక్షలో అలాంటి గాయాలేవీ డాక్టరుకు కనిపించలేదు. కనుక యానం వీరన్న, పోతుల నరసింహమూర్తి, ముచ్చర్ల పేర్రాజు, వేగిచిన సత్యం, వేణి పెద సత్యం నిర్దోషులని నిర్ణయిస్తున్నాను." అని పశ్చిమ గోదావరి జిల్లా అదనపు సెషన్సుజడ్జి శ్రీ బి. ఆర్. చలపతిరావు తీర్పు చెప్పారు.

నరసాపురం తాలూకా పీచుపాలెం వాస్తవ్యురాలు మోటూరు వీరవేణిని హత్యచేశారనీ, ఆమె తల్లి లక్ష్మీకాంతాన్నీ, వీరవేణిని వివాహమాడ తలపెట్టిన పొన్నూరు వెంకట సుబ్బారావును కొట్టారనీ యానం వీరన్న, పోతుల నరసింహమూర్తి, ముచ్చర్ల పేర్రాజు, వేగిచిన సత్యం, వేణి పెద సత్యం అనే వారిపై పోలీసులు నేరం ఆరోపించారు.

నేరారోపకుల వివరాలు: "వీరవేణి కాపుకులస్థురాలు. వయస్సు 16 సంవత్సరాలు. [illegible]. తల్లి, తమ్ముడు శ్రీరామమూర్తితో పీచుపాలెంలో వీరవేణి ఉంటోంది. తండ్రి ఇదివరకే మరణించాడు. పాలమ్మకొని కుటుంబాన్ని తల్లి పోషిస్తోంది. నేరం జరిగిన రోజుకు నాలుగు నెలల క్రిందట ఓనాడు రెండు రూపాయలు ఇస్తాను నాతో ఉండు అని వీరవేణిని నాలుగవ నిందితుడు అడుగగా వీరవేణి నిరాకరించి అసహ్యించుకొన్నదట"

"పొన్నాడు వెంకట సుబ్బారావు కూడా పీచుపాలెం గ్రామకాపురస్థుడే. పల్లె కులస్థుడు. నరసాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడుగా నెలకు రు. 60 జీతం తెచ్చుకుంటున్నాడు. పదెకరాల భూమితో, ఇల్లూ ఉన్నవి. వీరవేణిని చేసుకోవాలనే ఉద్దేశం అతనికి ఉన్నది. నేరం జరిగిన రోజుకు 6 నెలల పూర్వం, వీరవేణికి పెళ్ళిమాట చెప్పవలసినదిగా సుబ్బారావును లక్ష్మీకాంతం కోరినది సుబ్బారావు అంగీకరించాడు. లక్ష్మీకాంతం ఇంటికి వెళ్ళి పెళ్ళిమాట చెబుతూండేవాడు. సుబ్బారావుకూ, వీరవేణికీ మనస్సులు కలిసి పెండ్లి చేసుకుందామని నిర్ణయించుకున్నారు. వీరవేణిని చేసుకుంటానని సుబ్బారావు బాండు వ్రాసిఇచ్చాడు. ఆ సంగతి తల్లికి చెప్పగా, మొదట ఒప్పుకోలేదు కానీ, తరువాత అంగీకరించింది. అప్పటినుంచీ వీరవేణీ సుబ్బారావు దాంపత్య జీవితం ప్రారంభించారు. ఈ విషయమై కొంతమంది కాపులు తగాదా పెట్టారు. తగవు నిరర్థకమైనది."

"క్రిందటి డిసెంబరు 31-వ తేదీ రాత్రి వీరవేణి ఇంటికి సుబ్బారావు వెళ్తూండగా నిందితులు అతనిని చుట్టుముట్టి, సైకిలు లాక్కొని కొట్టడం ప్రారంభించారు. అగలాటాకు వీరవేణీ ఆమె తల్లీ వెళ్ళి నిందితులకు అడ్డుపడ్డారు. 'నా మొగుణ్ణి కొట్టేందుకు మీకెవరూ హక్కు ఇవ్వలేదు, నేను చేసుకుంటాను' అని వీరవేణి అన్నది"

"ఈ తగవులాటలో వీరవేణినీ, సుబ్బారావునూ కట్టెలతో కొట్టాలని నిందితులు యత్నించారు. ఇంటికి వీరవేణి పారిపోతూండగా ఒక నిందితుడు ఆమె జుట్టుపట్టుకొని క్రిందపడేసి పొట్టమీదా, గుండెలమీదా కాళ్లతో తొక్కారు. "మీ అందరూ కలిసి నన్ను చంపినా నా మొగుణ్ణి వదలను" అని వీరవేణి అన్నది. దానిమీదట ఆమెను నిందితులు ఇంకా కొట్టారు."

"ఆ తెల్లవారుఝామున వీరవేణిని ఒక ప్రైవేటు లేడీడాక్టరు దగ్గరకు లక్ష్మీకాంతం తీసుకువెళ్ళింది. అప్పటికే వీరవేణి నోట నురుగ కారుతోంది. ఆసుపత్రికి తీసుకు వెళ్ళవలసినదిగా అక్కడి డాక్టరు సలహా చెప్పింది. వీరవేణిని ఆసుపత్రికి తీసుకు వెళ్ళిన దానికి కొద్దిసేపటికి రోడ్డుమీదనే ఆమె మరణించింది."

నిందితులు కొట్టిన దెబ్బలకు వీరవేణి మరణించినదని నేరారోపకుల వాదన. నిందితులు తాము నేరం చేయలేదని వాదించారు.

గన్నేరుపప్పు తిన్నది

జడ్జి తీర్పులో ఇట్లా ఉన్నది. "లేడీ డాక్టరు వద్దకు తీసుకు వెళ్ళేటప్పటికి, గన్నేరు పప్పులని తినిపోయే స్థితిలో ఉన్నందున వీరవేణికి తాము చికిత్స చెయ్యమని ఆ డాక్టరు తాలూకు నర్సు చెప్పింది. వీరవేణి మంచంవద్ద వాంతి చేసుకున్న ప్రదేశంలోనిమన్ను, వీరవేణి కడుపూ, ప్రేగులూ రసాయన పరీక్షకు పంపగా వాటిలో గన్నేరుపప్పు ఉన్నట్లు తేలినది. వీరవేణి మంచంవద్ద రాగిపాత్రలో చింతపండు పులుసు కనిపించినది. వీరవేణికి పొత్తికడుపుమీదా గుండెలమీదా తగిలిన దెబ్బలకు వెయ్యడానికే ఆ పులుసును తయారు చేశానని వీరవేణి తల్లి చెప్పగా, వీరవేణి తిన్న విషం కక్కించేందుకే దానిని తయారు చేశారని నమ్మడానికి ఎక్కువ కారణం కనపడుతోంది. వీరవేణినీ, సుబ్బారావునూ చంపదలచిన వారు వారిని అయిదు చోట్లకు ఈడ్చుకొనివెళ్ళి చేతులతో గుద్దులతో చంపాలని ప్రయత్నించారనడం నమ్మడానికి వీలులేకుండా ఉన్నది. వారివద్ద ఆయుధాలు ఉన్నట్లు గానీ, ఆ యుధాలను వాడినట్లుగానీ సాక్ష్యం లేదు. వీరవేణికి చావు దెబ్బ తగిలిన కథా, సుబ్బారావుకూ, లక్ష్మీకాంతంకూ దెబ్బలు తగిలినమాటా నిజమే అయితే మరి వారికయా పోలీసులకు ఎందుకని ఫిర్యాదు చేయలేదూ? వీరవేణి మృతి సందేహాస్పదమైన పరిస్థితిలో సంభవించిందని పోలీసులే తమంతట తాము వారి ఇండ్లకువెళ్లారు గానీ వారికి ఎవరూ ఫిర్యాదు చేయలేదు. వీరవేణి ముఖంమీదా, శరీరంమీదా విపరీతంగా కొట్టారని ఆరోపణ జరిగినది కానీ, శవపరీక్షలో అలాంటి గాయాలేవి డాక్టరుకు కనిపించలేదు"

గోదావరిలో పడి ఆత్మహత్య చేసుకుంటానని వీరవేణి అదివరకు ఓసారి అన్నదని సాక్ష్యంలో తేలింది. పెండ్లి చేసుకుంటానని సుబ్బారావు మొదట వ్రాసియిచ్చినా, చేసుకోకుండా దాటవేస్తూ వచ్చాడనీ, లక్ష్మీకాంతం తగూ పెట్టకుండాకా వ్యవహారం వచ్చినదనీ కూడా సాక్ష్యంలో ఉన్నది."

"సాక్ష్యాన్ని బట్టి చూడగా గన్నేరు విషంతిని వీరవేణి మరణించిందని ఋజువవుతోంది. ఈ కారణాలవల్ల నిందితులు నేరం చేసినట్లు ఋజువు కాలేదని నిర్ణయిస్తూ వారిని వదలి పెడుతున్నాను."

ప్రభుత్వం తరఫున అడిషనల్ ప్రాసిక్యూటరు శ్రీ జంధ్యాల లక్ష్మన్న, నిందితులలో పోతుల నరసింహమూర్తి తరఫున శ్రీ కె. జగన్మోహనరావు, మిగతా నిందితుల తరఫున శ్రీయుతులు కంభంమెట్టు నారాయణరావు, పి. ఈశ్వరరావు, కె. వి. సుబ్బారావు గారలూ వాదించారు. (స్వ. వి.)

శ్రీ హరినాగభూషణం

బందరు న్యాయవాదుల జోహార్లు

బందరు, సెప్టెంబరు 9. శ్రీ హరి నాగభూషణం మృతిసంతాపిని జిల్లాజడ్జి కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. పూర్ణగుల్లి కొర్లమను నిన్న ప్రస్తావించారు. శ్రీ నాగభూషణంగారి పాండిత్య విశేషాలను వివరించి, వారి ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటించారు. జిల్లా జడ్జి తాము ఆవాహాలతో ఏకీభవిస్తున్నామన్నారు.

సోమవారం ఉదయం పదకొండింటి దాకా శ్రీ నాగభూషణంగారుబాగానే ఉన్నారు. శ్రీ నాగేశ్వరస్వామి దేవాలయంలో ఉంటున్న పరమానందాభివరిష్ఠాములవారు నాగభూషణంగారికి సన్యాసాశ్రమం ఇప్పించి శ్రీ రామానంద భారతీ తీర్థస్వామి అని పేరు పెట్టారు. ఆశ్రమస్వీకారం జరిగిన వెంటనే శ్రీ నాగభూషణం ఇహలోకయాత్ర చాలించారు. నలుగురు కొడుకులూ, ముగ్గురు కుమార్తెలూ పక్కనే ఉన్నారు.

నాదస్వరంతో ఊరేగింపుతూ శవాన్ని జవ్వారుపేటజంక్షన్‌దాకానూ అక్కడినుంచి మోటారు కారులోనూ పులిగడ్డ అక్విడక్టుకు తీసుకువెళ్లారు. కృష్ణలో శవనిమజ్జనం జరిగినది. స్వ వి

భారతి వుత్సవాలు

మద్రాసు, సెప్టెంబరు 9: భారత సంఘం యాజమాన్యమున 11 వ తేదీ శుక్రవారం సా. 6-30 లకు త్యాగరాయనగర్ లోని వాణీమహల్ వద్ద భారతి వుత్సవం జరుగుతుంది. శ్రీ టి. యం. భాస్కర తొండిమన్ అధ్యక్షతను జరిగే ఈ వుత్సవాలను శ్రీ యం. పి. శివజ్ఞానగ్రామణి ప్రారంభిస్తారు.

ఈ సందర్భమున శ్రీయుతులు టి. ఎస్. రామస్వామిశాస్త్రి, యం. ఎస్. సుబ్రహ్మణ్య అయ్యర్, కె. జమదగ్ని, యం. పి. పెరియస్వామి తూరన్ లకు షీల్డులు, కళాకేసరి శ్రీ కటుపూరు గాన హృద్యపిళ్ళైకు పతకము శ్రీ కె. భాష్యం సుబ్రహ్మణ్య అయ్యర్ బహూకరిస్తారు. రాజాజీకూడా ఉపన్యసిస్తారు.

మరికొన్ని పురపాలక సంఘాల ఎన్నికలు

నెల్లూరు

32 స్థానాలకు 83 గురి పోటీ

నెల్లూరు, సెప్టెంబరు 8: నెల్లూరు పురపాలక సంఘం 24 వార్డుల నుంచి 32 స్థానాలకు 83 గురు అభ్యర్థులు పోటీచేస్తున్నారు. అన్ని వార్డులలోనూ పోటీ ఉన్నది. నెల్లూరుకు రేడియో సెట్, మంచినీటిసప్లయి సిమెంట్ రోడ్లవంటి సౌకర్యాలను ఏర్పాటు చేయించిన ప్రస్తుత పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి కూడా పోటీ ఉన్నది.

కాంగ్రెసుపార్టీ పేరుతో అయితే అభ్యర్థులు లేరుగానీ, మొత్తం 82 స్థానాలకూ కాంగ్రెసువాదులు పోటీ చేస్తున్నారు. జనసంఘం అభ్యర్థులు ఇద్దరూ, సోషలిస్టులిద్దరూ, కమ్యూనిస్టులతో కూడిన పౌరసంఘం అభ్యర్థులు 18 మందీ పోటీలో ఉన్నారు.

పోటీలేకుండా 5 గురి ఎన్నిక

పెద్దాపురం, సెప్టెంబరు 7: పెద్దాపురం పురపాలక సంఘం 20 స్థానాలకూ మొత్తం 62 గురు అభ్యర్థిత్వ పత్రాలను దాఖలు చేశారు. 6 వ వార్డునుంచి శ్రీమతి శీలంశెట్టి లక్ష్మీనరసమ్మ, 10 వ వార్డునుంచి ప్రస్తుత పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ముప్పన రామారావు, 11 వ వార్డునుంచి శ్రీ బి. భీమరాజు, 15 వ వార్డునుంచి శ్రీ శ్రీరాం సూర్యప్రకాశరావు, 2 వ వార్డునుంచి శ్రీ పి. చిన సత్యనారాయణగారలు పోటీ లేకుండా ఎన్నికైనారు. (స్వ. వి.)

38 మంది ఉపసంహరణ

రాజమండ్రి, సెప్టెంబరు 7: రాజమండ్రి పురపాలక సంఘం 36 స్థానాలకూ దాఖలయిన 156 అభ్యర్థిత్వ పత్రాలలో నాలుగు అభ్యర్థిత్వపత్రాలు సక్రమంగా లేవని త్రోసివేశారు. మిగతా 152 అభ్యర్థులలో 37 గురు నేటి సాయంకాలం మూడింటిలోగానూ, అతిశుభాతి మరొక అభ్యర్థినీ ఉపసంహరించుకున్నారు. అంటే 31 స్థానాలకూ ఇక 114 గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. (స్వ. వి.)

హిందూపురం

పోటీలేకుండా ఆరుగురి ఎన్నిక

హిందూపురం, సెప్టెంబరు 8. హిందూపురం పురపాలక సంఘం 4, 5, 9, 11, 15 వార్డులలో పోటీ జరుగదు. ఈ వార్డులనుంచి శ్రీయుతులు కె. ఆర్. కృష్ణయ్య, కట్టా లక్ష్మీనారాయణయ్య, బి. నాగప్ప, హామీద్ ఖాన్, వి. కె. బషీర్ అహమ్మద్ గారలు పోటీలేకుండా ఎన్నికైనారని ప్రకటిస్తారు. 7 వ వార్డునుంచి ఇద్దరు సభ్యులు ఎన్నిక కావాలి. ఆ వార్డులోని రెండుస్థానాలలో మహిళలస్థానానికి మాత్రమే పోటీజరుగుతుంది. జనరల్ స్థానానికి అభ్యర్థిత్వపత్రలను దాఖలుచేసినవారిలో శ్రీ పి. రాఘువేంద్రాచార్యులువినా మిగిలిన వారందరూ ఉపసంహరించుకున్నారు. కనుక జనరల్ స్థానానికి శ్రీ రాఘువేంద్రాచార్యులు పోటీ లేకుండాఎన్నికైనట్లే. అంటే మొత్తం ఆరుగురు పోటీలేకుండా ఎన్నికైనారు. ఈ ఆరుగురిలో శ్రీ కె. ఆర్. కృష్ణయ్య ప్రస్తుత పురపాలక సంఘం అధ్యక్షుడు; శ్రీయుతులు రాఘువేంద్రాచార్యులు, లక్ష్మీనరసయ్య గారలు ప్రస్తుత పురపాలక సంఘ సభ్యులు. ఇంకా కొన్ని వార్డులలో పోటీ నివారించేందుకు పెద్దలు కృషిజరుపుతున్నారని తెలిసింది. (స్వ. వి.)

ప్రొద్దుటూరు

పోటీలేకుండా ముగ్గురి ఎన్నిక

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 7. ప్రొద్దుటూరు పురపాలక సంఘం ఒకటవ వార్డు నుంచి ప్రస్తుత పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ పాణెం యర్రమునిరెడ్డి, శ్రీమతి నీరాల నాగసుబ్బమ్మ, 8 వ వార్డునుంచి శ్రీ ఆసం సంజీవరెడ్డి పోటీలేకుండా ఎన్నికైనారు. శ్రీ యర్రమునిరెడ్డి గత 20 సంవత్సరాలనుంచీ, శ్రీ ఆసం సంజీవరెడ్డి గత 12 సంవత్సరాలనుంచీ పురపాలక సంఘ సభ్యులుగా ఎన్నికవుతున్నారు.

మొదట్లో మొత్తం 96 గురు అభ్యర్థిత్వ పత్రాలను దాఖలుచేశారు. నేటి సాయంకాలం 27 గురు తమ అభ్యర్థిత్వ పత్రాలను ఉపసంహరించుకున్నారు. ఇప్పటి పురపాలకసంఘ సభ్యులలో అయిదుగురుతప్ప మిగతా 19 మందీ మళ్ళీపోటీచేస్తున్నారు. పోటీలేకుండా ఎన్నికైన రెండు వార్డులూ పోను మిగతా 18 వార్డులనుంచి 59 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. అభ్యర్థుల పేర్ల నికర జాబితాను ఎన్నికాధికారి ప్రకటించారు. (స్వ. వి.)

హైదరాబాద్, సెప్టెంబర్ 8. తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా సురవరం పంచాయతీ అధ్యక్షపదవినుంచి శ్రీ బుదిరెడ్డి రామమూర్తిని ఈ నెల 4 తేదీనుండి తొలగించాలని స్థానిక సంస్థల ఇన్స్పెక్టరు జనరలు ఆదేశించారు.

అమెరికా వాణిజ్య రాయబారులను కలుసుకొనండి

మీరు దిగుమతులు, ఎగుమతులు, పెట్టుబడులు, లైసెన్సు విషయములు, ఇండియా సరకులకు అమెరికాలో ఎక్కువ విక్రయము పొందుటకు వివరములు, తెలిసికొనుటకు ఐలెండ్ గ్రౌండ్స్‌లో నడుచుచున్న లఘుపరిశ్రమల ప్రదర్శనము నందు పై రాయబారవర్గమును సెప్టెంబరు 30 వ తేదీవరకు కలుసుకొనవచ్చును.



ఎడ్విన్ సి. హిగ్‌బీ: రాయబారవర్గ నాయకుడు, వర్తకాభివృద్ధి కార్యములందును, మార్గము పద్ధతులు తెలిసికొనుటలోనునిపుణుడు. క్లీవ్‌లాండ్, ఒహియోయందలి యు. ఎస్. వర్తకశాఖ ఫీల్డు ఆఫీసునకు మేనేజరు. వీరు ఎల్లప్పుడు వాణిజ్య సంస్థలతోను, పారిశ్రామిక వర్గములతోను సంప్రదింపులు జరుపుచుందురు.

రాయన్ జె. డెరిక్: సాల్ట్ లేక్ సిటీ, వెస్టర్న్ స్టీల్ కంపెనీ అధ్యక్షుడు, జనరల్ మేనేజరు. ఉక్కు సామగ్రి విక్రయములో ఉక్కు నిర్మాణ పనులందు యంత్రముల అభివృద్ధియందు సిద్ధహస్తుడు. మరియు విశేషానుభవము గల ఇంజనీరు.



కెన్నిత్ ఓ బిర్కీ: చికాగో, హారిస్ ట్రస్ట్ & సేవింగ్స్ బ్యాంకు ఉపాధ్యక్షుడు. మర్చంటల్ బ్యాంకింగు నందుతుండు విశేషానుభవము గలవారు చిన్న తరంగతి, మధ్యతరంగతి, భారీయెత్తు సంస్థలకు ఋణములను నిచ్చే విషయములోనే గాక, పెట్టుబడి శక్తిని అభివృద్ధిచేసే విషయాలందునూ మేధావి.



రాబర్ట్ హబ్బర్డ్: హబ్బర్డ్స్ ఇంక్ అధ్యక్షుడు, కోశాధికారి. ఇది న్యూ మెక్సికోలోని ఆరుగురు సభ్యులుగల ఒక డిపార్టుమెంటు స్టోర్. ఇది అన్ని విధములైన వినిమయ వస్తువుల యందు వ్యాపారముచేయు సంస్థ. చిల్లర వర్తకంలో వీరు ముప్పది యేండ్ల అనుభవముగలవారు. డిపార్టుమెంటు స్టోరునందలి అన్నిశాఖల కొనుగోలు వివరములు సమగ్రముగా తెలిసినవారు.



జాన్ డబ్ల్యు బస్సీ: లోహశాస్త్రమునందు నిపుణుడు. ఓస్నాసి, ఓస్నాసీ ప్రాడక్ట్స్ & కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ నాష్‌విల్లీకి మాజీ ఉపాధ్యక్షుడు. యీ కంపెనీ ఫెర్రో అలాయి తయారు చేస్తుంది. 1956-58 లో 250,000 మెట్రిక్ టన్నుల మాంగనీసు ముడిఖనిజము, 300,000 టన్నుల క్రోమ్ ముడి ఖనిజము కొన్నది. ఇందులో అధిక భాగం ఇండియానుండి పొందినది.



హోవర్డ్ ఎన్. నట్: ఇండస్ట్రియల్ కన్సల్టెంట్స్ ఇంక్, హాలీవుడ్, ఫ్లోరిడా, అధ్యక్షుడు. ఇర్విన్ ఇంక్ అధ్యక్షుడు. వస్తువుత్పత్తిలోను, రిసర్చి ఇంజనీరింగులోను, విక్రయంలోను, పంపకములోను అందె వేసిన చెయ్యి. పారిశ్రామిక వాణిజ్య సంస్థలకు అవసరమైన సహాయమిచ్చే కార్యక్రమములందు వీరు ప్రత్యేక శ్రద్ధ చూపెదరు.


PUJA CONCESSION
ALSO A WATCH FREE
On order for three Watches
21 Jewels WATERPROOF SHOCK PROOF Centre Second Radium dial Wrist Watches Eachguaranteed 5 yrs.
NO.1 WRIST WATCH
21 JEWELS WATERPROOF CHROME 60/-
21 JEWELS ••• ROLD GOLD 65/-
NO 2 WRIST WATCH
21 JEWELS WATERPROOF CHROME 65/-
21 JEWELS ••• ROLD GOLD 70/-
NO.1 SIZE 10½"
NO.2 SIZE 9¾"
PIONEER WATCH Co.
PO.BOX NO.11420, CALCUTTA 6

PLEASING PERFUMES
OF TOP QUALITY FOR THE FESTIVALS
★ BHARAT MILAN ★ BHARAT GAURAV ★ KHUS INDIA
★ BHARAT-KI-SHAN ★ PARAG ★ MUSK SHYAMA
P.M. RATHOD & CO., PVT. LTD.
RATLAM (M.P)
MPS

రంగా బరువు ఎంత తగ్గిపోయాడో అంత బలమును పొందియున్నాడు.

రంగా కుస్తీ పందెం గెలిచాడు

అందువల్లనే ఆతడు తనకు తనకంటె ఎక్కువ బరువైన కక్షిదారుని ఓడించి—పందెం గెలిచాడు! రంగా తనబలమును గ్లూకోవిటా మూలాన పొందాడు. మీరు పనిలో గాని లేక ఆటయందుగాని అత్యంత చురుకుగా నున్నప్పుడు మీ శరీరానికి కావలసినట్టి రక్త చక్కెరలను గ్లూకోవిటా సమకూర్చుతుంది.

★ ★ ★

టీ కాఫీ, పాలు, మరియు చల్లని పానీయములలో గ్లూకోవిటాను చేర్చండి. ఒక కప్పుకు గాని లేక గ్లాసుకు గాని ఒకటి నుంచి మూడు టీ చెంచాల చొప్పున గ్లూకోవిటా వేసి బాగా కలపండి. సులువుగా కరిగిపోతుంది.

అధిక శక్తికోసం
గ్లూకోవిటా
కార్న్ ప్రాడక్ట్స్ కొ. (ఇండియా) ప్రైవేటు లి.
[illegible] ఏజెంట్లు: ప్యారీ అండ్ కొ. లిమిటెడ్,

కల్కెమికోవారి
కేశోరాల్
సుగంధ పూరితమైన ఆముదం
జుట్టు వొత్తుగా, నల్లగా అందంగా పెరగడానికి ఉపకరిస్తుంది.
ది కలకత్తా కెమికల్ కం., లిమిటెడ్ కలకత్తా-29
CAS-1/58 59 TE
దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు 1.
కార్టనుగల 6 ఔన్సుల సీసాలలోను, కార్టనులేని 10 ఔన్సుల సీసాలలోను, కేశోరాల్ యిప్పుడు లభించును.

వివేకము...
మీరు జీవిత భీమా ద్వారా
ఆదా చేయుట మీ భవిష్యత్తులో
భద్రతకొరకు వివేకముతో ఖర్చుపెట్టుటయే.



మీరు పెట్టే ఖర్చుల్లో అత్యవసరమైన వేమిటో ఎప్పుడైనా ఆలోచించారా? మీరు జీవితావసరములు అనుకునే తిండి, బట్ట, యిల్లు, చదువు మొదలగు వాటిని మీ ఖర్చుపద్దులో చేరుస్తారు. అయితే, వాటితోబాటు జీవిత భీమాను కూడా చేర్చి చూడండి!

మీ వృద్ధాప్యంలో మీకు యే కొరతలేకుండా చేస్తుంది జీవిత భీమా. దురదృష్టవశాత్తు మీరు గతించినట్లయితే మీ ప్రేమాభిమానాలను చూరగొన్న మీ కుటుంబానికి నిత్య జీవితావసరములను సమకూర్చుటలో యీ జీవిత భీమాయే తోడ్పడుతుంది.

మీ, మీ కుటుంబము శ్రేయస్సుకై జీవితాన్ని భీమాచేయాలి.

జీవిత భీమా
— మీరు బీమా చేసిననాడే మీకు రక్షణ కలుగుతుంది

EP/LIC/52/5

క్రీడారంగం

ఒలింపిక్స్‌కు 64 మందిని పంపడానికి నిర్ణయం

భారత ఒలింపిక్ సంఘం ప్రతిపాదనకు క్రీడా మండలి ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: వచ్చే ఏడాది రోమ్‌లో జరుగనున్న ఒలింపిక్ పోటీలకు 64 మందిని (49 మంది ఎథ్లీట్స్, 15 మంది అధికారులు) పంపాలంటూ భారత ఒలింపిక్ సంఘం చేసిన ప్రతిపాదనను అఖిలభారత క్రీడామండలి నేడు ఆమోదించినది. ఇందుకు ఒలింపిక్ సంఘానికి మూడులక్షల రూపాయలకు మించని మొత్తం గ్రాంటుచేయాలని మండలి ప్రభుత్వానికి సిఫార్సు చేసినది.

భారతజట్టును పంపడానికి 4,59,000 రూపాయలు ఖర్చు అవుతుందని ఒలింపిక్ సంఘం అంచనా వేసినది. దానిలో నూటికి 60 వంతుల మేరకు (అంటే 2,[illegible]8,000 రూపాయలు) భారత ప్రభుత్వము ఆర్థిక సహాయం చేయాలని కూడా ఆ సంఘం కోరినది.

ఒలింపిక్ సంఘం ప్రతిపాదన ననుసరించి ఆయా పోటీలకు పంపే ప్రతినిధుల వివరాలు ఇవి:

ఎథ్లెటిక్స్—ఎనమండుగురు ఎథ్లీట్స్, ఇద్దరు అధికారులు.

హాకీ - 18 మంది ఆటగాళ్ళు, ఇద్దరు అధికారులు

ఫుట్ బాల్ - 19 మంది ఆటగాళ్లు, ఇద్దరు అధికారులు.

కుస్తీ-నలుగురు మల్లులు, ఒక శిక్షకుడు. (ప్రతినిధివర్గ నాయకుడు (చెఫ్ డిమిషన్) ఒకరు.

సమాచార శాఖాధికారి - ఒకరు.

'ఎ' తరగతికి చెందిన హాకీఅంపైర్స్ ఇద్దరు.

మాస్యూర్స్ - ఇద్దరు.

వంటవాళ్లు - ఇద్దరు.

తొలి రౌండులో ప్రస్తుతం జరుగుతున్న ఆసియా మండలం పోటీలలో గెలుపొందితే మాత్రమే ఫుట్ బాల్ జట్టును రోమ్‌కు పంపడం జరుగుతుంది.

ఈ సందర్భంలో ఒలింపిక్ సంఘం సమర్పించిన అంచనాలు పరిశీలించి ఎదమిత్తంగా ఎంతమొత్తం గ్రాంటుచేసేది ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి మండలి నిశ్చయించినది.

మెల్బోర్న్ ఒలింపిక్స్‌కు జట్టు పంపే నిమిత్తం ఒలింపిక్ సంఘానికి 1,10,500 రూపాయలు ఋణంగా మంజూరు చేయడమైనది. దీనిని గ్రాంటుగ పరిగణించమని ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి కూడా మండలి నిశ్చయించింది

మండలి ఉపాధ్యక్షుడు పాటియాలా మహారాజు నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు. జర్మనీ ఎథ్లెట్స్ బృందం ఈ అక్టోబరులో మనదేశం మీదుగా జపాన్ వెళ్ళేటప్పుడు మనదేశంలో కొన్ని పోటీలలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ పోటీల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేయమని ప్రభుత్వానికి సిఫార్సుచేయ మండలి నిశ్చయించినది.

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జాతీయ వ్యాయామ క్రీడల పోటీలు న్యూఢిల్లీలో జరుగనున్నవి. ఈ సందర్భంలో సర్వీసెస్ స్పోర్ట్సు కంట్రోల్ బోర్డు తయారుచేసిన అంచనాలు పరిశీలించడానికి మండలి శ్రీ ఎమ్. కె. కౌల్ ను నియమించినది. ఆయన సూచనలపై గ్రాంటు విషయంలో ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరుగుతుంది.

జాతీయ క్రీడలవారం

జాతీయ పోటీలకు ముందుగా దేశంలో అంతటా జాతీయ క్రీడల వారోత్సవం ఏర్పాటు చేయడానికి కూడా మండలి నిశ్చయించినది. దానిలో భాగంగా ఒలింపిక్ సంఘానికి విరాళాలు సేకరించడానికి పతాక దినోత్సవం కూడా జరుగుతుంది. ఈ క్రీడల వారోత్సవం ప్రతి ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో జరుగుతుంది.

ఒలింపిక్ ఫుట్ బాల్ టూర్నమెంటు తొలిరౌండులో అఫ్ఘనిస్తాన్‌తో పోటీకి కాబూల్ కు జట్టు పంపే విషయంలో భారత సమాఖ్య ఆర్థిక సహాయం అర్థించినది. ఈ ఉభయదేశాల జట్లకు ఢిల్లీలో తిరిగి పోటీ జరుగుతుంది. ఆ తరువాతి ఖర్చులో నూటికి 60 వంతులుకు లెక్క లోటు భర్తీ చేయడానికి కొంత సమాఖ్యకు గ్రాంటు ఇవ్వమని ప్రభుత్వానికి సిఫార్సు చేయ మండలి నిశ్చయించినది.

డిసెంబరు ఆఖరివారంలో భారతదేశంలో ఆసియా లాన్ టెన్నిస్ చాంపియన్ షిప్స్ నిర్వహించడానికి అ. భా. లాన్‌టెన్నిస్ సంఘానికి తాత్కాలికంగా 25,000 రూపాయలు గ్రాంటు చేయమని మండలి ప్రభుత్వానికి సిఫార్సు చేసినది.

కేంద్ర శిక్షణ పరిషత్తు స్థాపనకు, విస్తృతమైన ప్రాతిపదికపై జాతీయ శిక్షణపథకం అమలుపరచడానికి ఉపసంఘం చేసిన ప్రతిపాదనను మండలి ఆమోదించినది. ఈ రెండు ప్రతిపాదనలను సాధ్యమైనంతత్వరలో అమలుపరచమని మండలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

పరిషత్తు స్థాపనకు తగినప్రదేశం నిర్ణయించే నిమిత్తం శ్రీ ఎమ్. ఎస్. గులీప్ సింగ్ జీ, శ్రీ జి. డి. సోంధీ, శ్రీ నవల్ హెచ్. తతాలతో ఉపసంఘం ఏర్పాటు చేయడం జరిగినది.

అధ్యక్షుడుగా దులీప్‌సింగ్‌జీ నియామకం

కేంద్రమంత్రిగా నియమితులైన పిదప డాక్టరు పి సుబ్బరాయన్ మండలి అధ్యక్షపదవికి రాజీనామా సమర్పించారు. ఆయన స్థానంలో మండలి అధ్యక్షుడుగా శ్రీ ఎమ్. ఎస్ గులీప్ సింగ్ జీని భారత ప్రభుత్వ విద్యాశాఖ నియమించినది.

లాంకషైర్‌తో క్రికెట్‌పోటీ డ్రా

ఆప్టే, బేగ్‌ల బాటింగ్ ప్రతిభ

బ్లాక్ పూల్, సెప్టెంబరు 8: లాంకషైర్ జట్టుకు, భారతజట్టుకు ఇక్కడ సాగుతున్న మూడురోజుల క్రికెట్ పోటీ నేడు డ్రా అయినది.

ఈ పోటిలో గెలుపొందడానికి భారతజట్టు రెండవ ఇన్నింగ్సులో 135 నిమిషాలలో 214 పరుగులు చేయవలసి వచ్చినది. కాని మూడు వికెట్ల నష్టానికి 148 పరుగులు మాత్రమే చేశారు. అయితే ఆప్టే, బేగ్ చాలా సమర్థంగా బాట్ చేశారు. ఆప్టే 70 నిమిషాలలో 55 పరుగులు, బేగ్ అవుటు కాకుండా [illegible]9 పరుగులు చేశారు. ఆప్టే ఎనిమిది, బేగ్ తొమ్మిది బౌండరీలు కొట్టినారు.

స్కోరు వివరాలు:

లాంకషైర్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 486 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు. (గ్రీన్స్ 202 నాట్ అవుటు, పుల్లార్ 78.)

భారతజట్టు మొదటి ఇన్నింగ్సు—కంట్రాక్టర్ 39, ఆప్టే 28, బేగ్ 26, నడ్కర్ణి 12, బోర్డే 59, గయక్వాడ్ 2, కృపాల్ సింగ్ 178, జయసింహా 56, తమానే 10, సురేంద్రనాథ్ (నాట్ అవుటు) 18, గుప్తే 1, ఎక్‌స్ట్రా 19, మొత్తం 448.

వికెట్లు నష్టమైన దశలు: 1-36, 2-97, 3 101, 4-120, 5-123, 6-286 7-342, 8 381, 9 446.

బౌలింగ్ వివరాలు:

స్టాథామ్	31-8-57-3
హిగ్స్	28.3-6-78-3
కాలిన్స్	27-9-84-1
గ్రీన్‌హో	87-6-140-1
బూత్	19-5-70-2

లాంకషైర్ రెండవ ఇన్నింగ్సు—పుల్లార్ 27, వాష్‌బ్రూక్ 0, గ్రీన్స్ 18, మార్నర్ 0, కాలిన్స్ 33, బాండ్ (నాట్ అవుటు) 50, బూత్ (నాట్ అవుటు) 37. ఎక్‌స్ట్రా 2. మొత్తం అయిదువికెట్ల నష్టానికి 175 పరుగులు చేసి ముగిసినట్లు ప్రకటించారు.

వికెట్లు నష్టమైన దశలు: 1-1, 2-28, 3-2[illegible], 4-73, 5-87.

బౌలింగ్ వివరాలు:

సురేంద్రనాథ్	10-1-47-2
జయసింహా	1[illegible]-[illegible]-87-3
గుప్తే	3-0-20-0
నడ్కర్ణి	2.5-0-[illegible]9-0

భారతజట్టు రెండవ ఇన్నింగ్సు—కంట్రాక్టర్ 19, ఆప్టే [illegible], నడ్కర్ణి 1, బేగ్ (నాట్ అవుటు) [illegible]9, బోర్డే (నాట్ అవుటు) 12. ఎక్‌స్ట్రా 2. మొత్తం మూడు వికెట్లకు 148.

వికెట్లు నష్టమైన దశలు: 1-48, 2-49, 3-101.

బౌలింగ్ వివరాలు:

స్టాథామ్	9-0-48-1
హిగ్స్	15-1-63-1
గ్రీన్‌హో	2-0-14-0
కాలిన్స్	4-0-21-1

రేపు స్కార్‌బరోలో టి. ఎన్. పియర్స్ జట్టుకు, భారతజట్టుకు మూడురోజుల పోటీ ప్రారంభం అవుతుంది.

భారత హాకీజట్టుకు ఇద్దరి ఎన్నిక

పాటియాలా, సెప్టెంబరు 8: ఈ నెల 21వ తేదీనుంచి యూరోపులో పర్యటించే భారత హాకీజట్టుకు భోర్లెన్ సిన్ఫీల్డ్ (రైల్వేస్), చరణ్‌జిత్ (పంజాబ్) కూడా ఎన్నికైనారు.

విజయా క్రికెట్ క్లబ్ గెలుపు

విజయవాడ, సెప్టెంబరు 4: ఇక్కడ జరిగిన క్రికెట్ పోటీలో విజయా క్రికెట్ క్లబ్ జట్టు 122 పరుగుల తేడాతో న్యూరిక్రియేషన్ క్లబ్ జట్టును ఓడించారు.

విజయా ఇన్నింగ్సులో ఎ. వి. ఆర్. ప్రసాద్ (59), ఎమ్. వి. నరసింహారావు (51) కలిసి అవుటుకాకుండా 115 పరుగులు చేశారు

స్కోరు వివరాలు: విజయ క్రికెట్ క్లబ్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు, (ప్రసాద్ 59 నాట్ అవుటు నరసింహారావు 51 నాట్ అవుటు)

న్యూ రిక్రియేషన్ క్లబ్—30 (జి. రామకృష్ణ 11 పరుగులకు ఆరు, ఎమ్. వి. శాస్త్రి ఆరు పరుగులకు రెండు మూర్తి 10 పరుగులకు రెండు).

ఫుట్‌బాల్ శిక్షణ శిబిరాల నిర్వహణ

హైదరాబాదు, సెప్టెంబరు 8:—పదహారు సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలురకు ఫుట్ బాల్ ఆటలో శిక్షణ గరపడానికి అక్టోబరు 1వ తేది తిరువాతి అదనంగా మూడు శిబిరాలు నిర్వహించ నున్నట్లు రహీమ్ ఫుట్ బాల్ శిక్షణ కేంద్రం కార్యదర్శి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ తెలియ పరచుతున్నారు.

శిక్షణార్థులు సెప్టెంబరు 20వ తేదీలోగా శ్రీ ఎమ్. వి. ఎల్లయ్య (ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్, అకౌంట్ డిపార్టు మెంట్ సెంట్రల్ రైల్వే, సికిందరాబాదు) కు దరఖాస్తులు పంపవలసి ఉన్నది.

ఈ శిబిరాలను తిరుమలగౌరి, బొలారమ్, లాల్ గూడాలలో ఏర్పాటు చేస్తారు.

యూత్‌లీగ్ టేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు, సెప్టెంబరు 6: గుంటూరు యూత్ లీగ్ యాజమాన్యాన ద్వితీయ వార్షిక ఓపెన్ టేబుల్ టెన్నిస్ టూర్నమెంటు సెప్టెంబరు 24 నుంచి 27వ తేదీవరకు జరుగుతుంది.

ఈ టూర్నమెంటులో పురుషుల సింగిల్స్, డబుల్స్ స్త్రీల సింగిల్స్, డబుల్స్ పురుషుల [illegible] సింగిల్స్, డబుల్స్ 14 సంవత్సరాలులోపు వయసు కలిగిన బాలుర సింగిల్స్ డబుల్స్ పోటీలు జరుగుతవి.

పాల్గొన గోరువారు సెప్టెంబరు 16వ తేదీలోగా తమ దరఖాస్తులను శ్రీ ఎక్ పానకాలు (కార్యదర్శి యూత్ లీగ్ 1వ లైన్ బ్రాడీపేట గుంటూరు-2) కు పంపవలసి ఉంటుంది. ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించడం జరుగదని శ్రీ పానకాలు ప్రకటిస్తున్నారు. (స్వ. వి)

బాపట్ల పాడి కేంద్రం కొత్త భవనాలు

వ్యవసాయమంత్రిచే ప్రారంభోత్సవం

బాపట్ల, సెప్టెంబరు 7: బాపట్ల వ్యవసాయ కళాశాల పాడికేంద్రం తాలూకు కొత్త భవనాలను వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈనెల 5వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

అంతకుముందు వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఎన్. సి. సి. దళం సైనిక వందనాన్ని మంత్రి స్వీకరించి వ్యవసాయ కళాశాలలోని వివిధ విభాగాలనూ చూచారు.

కళాశాల వ్యవసాయ క్షేత్రం కార్యాలయం ఎదురుగా కొబ్బరిమొక్కను మంత్రి నాటారు.

ఆ తరువాత విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ వ్యవసాయ కళాశాలలో వీలైనంత త్వరలో ఎమ్. ఎస్. సి. తరగతులను ఏర్పాటు చేయనున్న కృషిలో సహాయపడ గలవని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. (స్వ. వి.)

వ్యవసాయాభివృద్ధికి 1000 కోట్లు

తృతీయ ప్రణాళికలో కేటాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7. తృతీయ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి 1000 కోట్ల రూపాయలను కేటాయించగలరని తెలుస్తున్నది. తుది నిర్ణయాలు సెప్టెంబరు 14, 5 తేదీలలో జరుగగలవట. ఇంత మొత్తంతో 10 కోట్ల టన్నుల వ్యవసాయోత్పత్తిని ఆశిస్తున్నారటకూడా.

నాటు ఉక్కు ఉత్పత్తి

హైదరాబాదు, సెప్టెంబరు 8: ఈ సంవత్సరం పాటు ఉక్కు ఉత్పత్తి 20 లక్షల టన్నులదాకా వుండవచ్చని భారత ఇనుము, ఉక్కు కంట్రోలరు శ్రీ బాం ఇవాళ చెప్పారు.

హైదరాబాద్, సికింద్రాబాద ఇనుము, ఉక్కు వర్తకుల సంఘం వినతి పత్రమునకు సమాధానం ఇస్తూ ఆరు లేక ఎనిమిది నెలల్లో సమృద్ధిగా ఉక్కు లభించగలదని శ్రీ బాం ఆశించారు.

"రెండు మూడు సంవత్సరాల క్రిందటికంటే ఇప్పుడు ఉక్కు పరిస్థితి కొంచెం మెరుగుగావుంది. దక్షిణ దేశ నిక్కుల మూలాన 1958లో పరిస్థితి చాలా క్లిష్టం అయింది. దిగుమతులను బాగా తగ్గించవలసివచ్చింది. ఈసంవత్సరం పారిశ్రామికానికి కావలసిన 80 లక్షల టన్నులకంటె చాల ఎక్కువగా ఉక్కు లభించవచ్చును. గుక్క ఇనుముకు సంబంధించినంతవరకు స్వయం సమృద్ధముగా కలిగి ఉన్నాం. భారత ప్రభుత్వం రెండులక్షల టన్నుల గుక్క ఇనుము ఎగుమతికి అంగీకరించివున్నారు.

మేకులు కొరతగావున్నాయి. కుటీర పరిశ్రమల ద్వారా తీగె మేకులను ఉత్పత్తిచేయనున్నందున పరిస్థితి త్వరలోనే చక్కబడగలదు" అని శ్రీ బాం తెలియజేశారు.

శుక్రవారం 11-9-59 తేదీనుండి
సెలెక్ట్ – మద్రాసు
"ముందడుగు"
(తెలుగు చిత్రం)
జగ్గయ్య, కీ॥ శే॥ ఆర్. నాగేశ్వరరావు, సాకార్ జానకి, గిరిజ.

'సినీరమ' (గమనిక)
ప్రచురణ తేదీ మార్పు:
కొన్ని అనివార్య కారణాలవల్ల సినీరమ విడుదల 5 & 20 తేదీలకు బదులుగా 10 & 25 వ తేదీలతో వెలువరించ నిశ్చయించుకున్నాము.
మా ఏజంట్లు, పాఠకులు, హితాభిలాషులు, యీ మార్పును గమనించి సహకరించగలరని ప్రార్థిస్తున్నాం.
మేనేజ్ మెంట్.





Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.